## ఉపాధ్యాయులకు ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులకు ఐఆర్ వెంటనే ప్రకటించాలని పీఆర్టీయూ ఏ.పి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మిట్టా కృష్ణయ్య, ఏ ఎం. గిరిప్రసాద్ లు డిమాండ్ చేశారు. శనివారం అనంతపురంలో పి ఆర్ టి యు ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టా కృష్ణయ్య మాట్లాడుతూ ఐ ఆర్ ను ప్రకటించాలని, డీఎస్సీ 2024 నోటిఫికేషన్లో ఇచ్చి నట్లు అప్రెంటిస్ విధానాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. ఎం. గిరిప్రసాద్ మాట్లాడుతూ పిఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, 2003 సంవత్సరం ముందు నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఓపిఎస్ వర్తింపజేయాలని, పాఠశాల గ్రాంటు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు బి.రామ కృష్ణారెడ్డి,టి, చంద్రశేఖర రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.పురుషోత్తం రెడ్డి మరియు జి తిమ్మారెడ్డి పిఆర్టీయు రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి, సి. రామకృష్ణారెడ్డి, ఎన్. రజనీకాంత్ రెడ్డి, శ్రీమతి సుగుణమ్మ వి.దామోదర రెడ్డి, ఉమామహేష్, ఎస్. రామకృష్ణ, ఎం, లింగన్న,ఏ, నరేంద్ర రెడ్డి, వై సి.ప్రసాద్ రెడ్డి, ఆర్.సి.విజయకుమార్, ఎం. సంజీవరెడ్డి, జి. రామయ్య, బి, చంద్రమోహన్, కె.వి. రమణారెడ్డి, కె. శివారెడ్డి, జి. వెంకట్నరాయణ, బి. వేమారెడ్డి, నారాయణ స్వామి, గోపికృష్ణ, రజని కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఐసీసీయూకు కుర్చీల వితరణ

### అందజేసిన హెడ్ నర్స్ మరియమ్మ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర ఐసియూ విభాగానికి ఆసుపత్రిలో విధులు నిర్వహించే హెడ్ నర్స్ మరియమ్మ 10 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు కు వాటిని అందించారు. ఆసుపత్రి పరిధిలో అత్యవసర వైద్య విభాగానికి తన వంతు సహకారాన్ని అందించడం గర్వకారణం అని కొనియాడారు. ఆసుపత్రికి మానవతామూర్తులు అందించే సహకారం రోగులకు మరింత వైద్య సేవలను అందించడంలో తోడ్పడుతుందని తెలిపారు. కుర్చీలను అందించిన మరియమ్మను ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఇఓకు శుభాకాంక్షల వెల్లువ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా నూతన డిఈఓ గా శనివారం బాధ్యతలు స్వీకరించిన వరలక్ష్మికి ఎస్సీ ఎస్టీ ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తారాచంద్రనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్,డీసీబీ సెక్రెటరీ పురుషోత్తం బాబు, మండల విద్యాశాఖ అధికారులు 1 వెంకటస్వామి, మల్లికార్జున, ఎంఈఓ 2 ఉరామచంద్ర, లింగా నాయక్, హరికృష్ణ,మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు సాయి ప్రసాద్, శ్రీనివాస ప్రసాద్,మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అనంత బాలోత్సవంకు నూతన డిఈఓకు ఆహ్వానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల 12, 13 ,14 తేదీలలో జరుగు అనంత బారోత్సవము పిల్లల పండుగ-4 కు హాజరుకావాలని నూతన డీఈవో వరలక్ష్మికి కమిటీ సభ్యులు శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పిల్లలు తీవ్ర ఒత్తిడికి లోనై వారికి ఇష్టమైనటువంటి లేకపోవడం, సెల్లులోనే గేమ్స్ సినిమాలతో కాలం గడుపుతున్న ఈ తరుణంలో ఈ పిల్ల పండుగను ఉపయోగించుకోవాలని తెలిపారు. జడ్జి చేయు విభాగాలను తెలియజేసి 12వ తేదీ ఉదయం ప్రారంభ సమావేశం కు ఆహ్వానిస్తున్నామన్నారు. గత మూడు సంవత్సరాల అనంత బాలోత్సవం అకడమిక్ అనుభవం తో ఈ సంవత్సరం హాజరైన అందరి సహకారం తో ఈ 4వ అనంత బాలోత్సవ పిల్లల పండుగ జయప్రదం చేయాలని కోరారు. డిఇఓ మాట్లాడుతూ చాలా పిల్లల తెలివితేటలు సృజనాత్మకతను వెలికి తీయడానికి మంచి కార్యక్రమమని, పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సావిత్ర కమిటీ కోశాధికారి మహమ్మద్ జిలాన్ ,సభ్యులు లింగమయ్య, కోటేశ్వరప్ప, గోవిందరాజులు, రమణయ్య ,రామాంజనమ్మ ,ప్రజ్ఞ సురేష్, సుబ్బరాయుడు, శివప్రసాద్, ఎల్లార్ వెంకటరమణ, వీరుపాక్షి ,రసూల్, డాక్టర్ నాగేంద్ర ఈరన్న చిలుకూరి దీవెన, రోహిణి ,యామిని, మధుర శ్రీ, పారిజాత కుమారి ,పురందరుడు ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతులకు పేదరికం అడ్డు కాకుడదు

**పేద కుటుంబానికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్**

**మతిస్థిమితం లేని విద్యావంతుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సొంత ఖర్చులతో 6వేలు విలువ చేసే మందుల (మెడిసన్) సాయం... ట్రస్ట్ ద్వారా రూ.8వేలు సాయం**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని కంబదూరు మండలం జెల్లిపల్లి గ్రామానికి చెందిన మురళి 2016లో బీటెక్ 3వ సంవత్సరం చదువుతుండగా మతిస్థిమితం కోల్పోయిన విద్యా వంతుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మూడు నెలల సరిపడా రూ.6వేలు విలువ చేసే మందులు, ట్రస్ట్ ద్వారా రూ.8వేలు చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. శనివారం బాధిత కుటుంబం వద్ద కు స్వయంగా వెళ్లి మందులను అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకున్నారు. కుటుంబంలో రామకృష్ణ కు నలుగురు సంతానం కాగా అందరూ విద్యా వంతులే కానీ విద్యా వంతులకు పేదరికం అడ్డుగా మారింది. బాధిత కుటుంబ సభ్యులకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ అండగా నిలిచారు. మతిస్థిమితం లేని మురళికి సంబదించిన ఈ మందులు కర్ణాటక లోని శివమొగ్గ ప్రాంతం లో దొరుకుతాయని కుటుంబ సభ్యులు తెలపగా శివ మొగ్గ నుండే మందులు తెప్పించి అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమే విద్య వైద్యానికి సాయం అందించడమని అన్నారు. నియోజకవర్గం లో విద్య కు పేదరికం అడ్డు కాకూడదు అని, వైద్యం తీసుకోలేక ఏ పేద వారు ఇబ్బంది పడకూడదు అని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలందించాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా ఎవరికి ఏ కష్టం వచ్చిన నా మిత్రుల ద్వారా విషయం తెలుసుకొని బాయిత కుటుంబాలకు చేయూతనందిస్తున్నానని అన్నారు. సాయం చేయడం లో నాకు చాలా సంతోషంగా ఉందని, దాతలు సహకారంతో పాటు వ్యక్తిగతంగా కూడా సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్, సభ్యులు లోకేష్, తిప్పేస్వామి, కంబదూరు వెంకి పాల్గొన్నారు.

## ఎన్నికల సన్నద్ధతకు ప్రణాళికలు సిద్ధం చేశాం

**మొదటి పేజీ తరువాయి :** ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలు, ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, రవాణా తదితర సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ కు సూచించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం

**మొదటి పేజీ తరువాయి**

మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పయ్యావుల సోదరులు చేసే సంక్షేమం చూసి టిడిపిలోకి చేరికలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక తాండాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పయ్యావుల శ్రీనివాసులు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. యలగలవంక గ్రామానికి చెందిన 20కుటుంబాలు వైస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి అనంతపురం పయ్యావుల శ్రీనివాసులు స్వగృహంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి టిడిపిలోకి చేరిన 20కుటుంబాలు వారికి పయ్యావుల శ్రీనివాసులు టిడిపి కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక టీడీపీలోకి చేరుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయక్, అశోక్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బెస్త సురేశ్ పార్థివదేహానికి నివాళులర్పించిన పలువురు నాయకులు



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో శనివారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు బెస్త సురేష్ అనే యువకుడు(36) మృతి చెందడం జరిగింది. రాయదుర్గం సమన్వయకర్త మెట్ట గోవింద్ రెడ్డి సూచన మేరకు మండల్ లీడర్స్ అయిన సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రహమతుల్లా, నాగలాపురం గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి, అంజిరెడ్డి, శివకుమార్, బోయ వన్నూరు స్వామి, బెస్త గోవిందు తదితరులు పాల్గొని ఆ కుటుంబానికి అన్ని విధాల పార్టీ అండదండలు ఉంటాయని ఇంత చిన్న వయసులోనే ఇలా జరగడం చాలా బాధగా ఉందని చెప్పి, ఆ కుటుంబానికి ఆ భగవంతుడు తీరని అన్యాయం చేశాడని ఆ కుటుంబస్తులను ఓదార్చడం జరిగింది.

## బిజెపి ఆధ్వర్యంలో 'పల్లెకు పోదాం'

### పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ కొనకొండ్ల రాజేష్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మరియు జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజవర్గం బెలుగుప్ప మండల కేంద్రంలో శనివారం నియోజవర్గ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వన్నూరు స్వామి, కిషన్ మోర్చ జిల్లా కో కన్వీనర్ బోయ మనోహర్, మండల యువమోర్చా అధ్యక్షుడు మధు పూజారి, నాయకులు మహేంద్ర, ఆంజనేయ నాయక్ పాల్గొని మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి పల్లెకపోదాం కార్యక్రమంలో కరపత్రాలను, బిజెపి అందించిన సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసే బుక్లెట్లను ప్రజలకు అందించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన బాగుందని హర్షం వ్యక్తం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షణకావేశంలో నిండు సంసారం నాశనం...

### రైలు కిందపడి తండ్రి మృతి... అనాథగా మారిన చిన్నారి





**యాడికి, మేజర్ న్యూస్ :**

యాడికి మండల కేంద్రంలో శుక్రవారం క్షణికావేషంతో భర్త భార్యను, కూతురిని ఊపిరాడకుండా దారుణంగా హత్య చేసి, శనివారం భర్త కూడా రైలు కింద పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. నిందితుడు రామకృష్ణ శనివారం తాడిపత్రి పెద్దపొడుమల రైల్వేటేషన్ వద్ద తన చేతిపై చంద్రావతి నన్ను క్షమించు అంటూ రైలు కిందపడి మృతి చెందాడు. దీంతో పెద్ద కుమార్తె తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలింది. ఒక్క క్షణం ఆలోచించి ఉంటే ఒక్క నిండు సంసారం వందేళ్ళ జీవితానికి మైలురాయి అయ్యేది. ప్రస్తుతం ఆవేశాన్ని అదుపు చేసుకోలేక తండ్రి రామకృష్ణ తొందరపాటు వల్ల ఆవేశానికిలోనై భార్య చంద్రావతిని, 9 నెలల చిన్నారిని అతి దారుణంగా చంపి అతను కూడా తను చాలించడం ఆ చిన్నారిని చూసిన వారంతా అయ్యో పాపం అంటున్నారే తప్ప పాపను దగ్గరికి చేర్చుకునేవారు కరువయ్యారు. ఆ చిన్నారి మూడేళ్ల తన్విత చూపుల్లో తల్లిదండ్రులు తోటి చెల్లెలు మృతి చెందిన కళ్ళల్లో ఇలాంటి బాధలు లేకుండా ఏమీ తెలియదు కాబట్టి ఆ చిన్నారి చూపులు పలువురుని కంటతడి పెట్టించింది. శనివారం తండ్రి కూడా క్షణికావేశం తొందరపాటుతనం రైలు కిందపడి మృతి చెందిన సంఘటనతో ఒక నిండు సంసారం నాశనమైనట్టు తెలుస్తుందంటూ ఆ చిన్నారికి దిక్కు ఎవరు, ఆ చిన్నారి చూపుల్లో నాన్న, అమ్మ ఒక్క క్షణం ఆలోచించి ఉంటే మన కుటుంబం ఇలా నాశనం అయ్యేదా అని అర్థమవుతున్నట్టు తెలుస్తుంది.

# ఉద్యోగాలు ఇవ్వమంటే ముందస్తు అక్రమ అరెస్టులా : ఏఐవైఫ్



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాష్ట్రాము లో నిరుద్యోగులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్రేష్ హెచ్చరించారు. 25000 వేల పోస్టులతో మెగా డిఎస్సి విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీన ఏ ఐ వై ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయ ముట్టడికి పిలుపునివ్వగా, ఈ కార్యక్రమానికి రాయదుర్గం నుంచి బయలుదేరుతున్న ఏఐ వైఫ్ నాయకులను పట్టణ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. సందర్భంగా కొట్రేష్ మాట్లాడుతూ ముట్టడికి తరలి వెళ్లకుండా ముందస్తుగా ఇలా పోలీసులచేత నోటిసులపేరుతో ఇళ్ళ దగ్గర కీ వచ్చి ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని జగన్ ప్రభుత్వం చూస్తుందన్నారు. వీటికి రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు తో నిరుద్యోగులుగా తగిన బుద్ధి చెప్తా. రాష్ట్రంలో శ్రీకాకుళంలో డీఎస్సీ నిరుద్యోగి అదేవిధంగా ఈరోజు ఒక దివ్యంగురాలైన ఒక నిరుద్యోగి రాష్ట్రంలో అధిక ఉద్యోగాలు విడుదల చేయకపోవడంతో మునస్థాపంతో ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందన్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి మాత్రం పట్టడం లేదన్నారు. కేవలం ఈ మినీ డీఎస్సీ ని ఎన్నికల స్టంట్ కి ఉపయోగపడుతున్నారు. తప్ప ఏమాత్రం నిరుద్యోగులకి న్యాయం చేయడనీకి కాదు రాష్ట్రంలో పరిశ్రమల కల్పన లేదు కనీసం ఉన్నటువంటి ఉద్యోగాలనైనా భర్తీ చేస్తారంటే వాటిని కూడా పెడచెవిని పెట్టి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు. దశలవారీగా ఉద్యమాలు చేపడతామని నిరుద్యోగుల పక్షాన నిలబడతామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో తాలూకా కార్యవర్గ సభ్యులు యోగేంద్ర, తాలూకా నాయకులు దినకర్, తేజ తదితరులకు రాయదుర్గం పోలీస్లు నోటీసులు అందజేశారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

రాయదుర్గం టౌన్ న్యూస్ : పోస్టర్లను ఆవిష్కరించిన రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్



పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఈ నెల 13,14, 15, తేదీలలో జరుగును న్నయని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దుర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాయదుర్గం లోని ఆయన కార్యాలయంలో పోస్టర్లు అనంతరం విడుదల చేసిన గిరిజనుల్లో చైతన్యం రావాలని ప్రతి ఒక్క గిరిజన విద్యార్థులు యువత ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో స్థిరపడాలని ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భోజ్ రాజ్ నాయక్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివశంకర్ నాయక్ జి వి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు (గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం) మరియు గిరిజన సంఘం రాయదుర్గం డివిజన్ అధ్యక్షులు హరినాయక్, మోహన్ నాయక్, వెంకటేష్ నాయక్ ,ప్రసాద్ నాయక్, గోపి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాదంలో ఎముకలు రావడం దయనీయమైన పరిస్థితి

**- విశ్వహిందూ పరిషత్ భజరంగ్దళ్ నాయకులు**



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : పవిత్రమైనటువంటి పుణ్యక్షేత్రం శ్రీశైలంలో ద్వాదశి జ్యోతిర్లింగాలు శక్తిపీఠం సాక్షాత్తు అమ్మవారి ప్రసాదంలో మాంసాహారం ఎముకలు రావడం దయనీయమైన పరిస్థితి అని విశ్వహిందూ పరిషత్ భజరంగ్దళ్ నాయకులు పేర్కొన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన వారిని, ఈ ప్రసాదం పంచే వారిని ఆలయ పర్యవేక్షణ బృందాన్ని, ఇవో, ఏఈఓ ని వెంటనే సస్పెండ్ చేసి వీరిపైన క్రిమినల్ కేసులు పెట్టాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే అక్కడ అనేకమైనటువంటి గతంలో కూడా అక్కడున్న అన్యమతస్తులు దుకాణాలు వ్యక్తులు కూడా భక్తులపైన గొడ్డలితో దాడులు చేసిన సందర్భాలు, మద్యపానంతో కూడా చిక్కడం జరిగిందని, అలాగే మాంసం ముక్కలతో, పేకాట ముక్కలు ఇలాంటి వాడుతూ అనేక సందర్భాల్లో పరిసర ప్రాంతాల్లో జరిగినటువంటి సందర్భంగా వీటన్నింటికీ కారణమైన వారిని వెంటనే విచారణ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర బజరంగ్దళ్ సాప్తహిక్ కన్వీనియర్ కసాపురం రవి డిమాండ్ చేయడం జరుగింది. ఇలాంటివి పునరావతం కాకుండా భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తూ గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా ప్రముఖ బండి మురళి, బజరంగ్ దళ్ గో రక్షా ప్రముఖ్ బీమా యాదవ్, బలోపాసన ప్రముఖ్ దాసరి శ్రీనివాసులు, సహసేవ ప్రముఖ్ నారాయణరెడ్డి, సత్సంగ్ ప్రముఖ్ మోహన్ నాయుడు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు ఆరోగ్య విషయాలపై అవగాహన

**పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు తరచూ వైద్య పరీక్షలు చేయించుకుని, పోషక విలువలతో కూడిన తాజా ఆకుకూరలు, కూరగాయలతో కూడిన భోజనాన్ని ఆహారంగా తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పి.వి అనికేత్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ పి.వి అనికేత్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ అనికేత్, డాక్టర్ మనోజ్ఞ గర్భవతులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేవరకు అన్ని రకాల పరీక్షలు సకాలంలో చేయించుకోవాలని అవగాహన కల్పించారు. రక్తహీనత నిర్మూలనకు ఐరన్ మాత్రలు, బిడ్డ ఆరోగ్యంగా పెరగడం కోసం కాల్షియం మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ పోషకాహార విలువలపై గర్భిణీలకు అవగాహన కల్పించారు. గర్భవతులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వారానికి నాలుగైదు రోజులు తాజా ఆకుకూరలు, కూరగాయలు భోజనంలో తీసుకోవడం ద్వారా అందులో ఖనిజ లవణాలు, విటమిన్లు లభ్యమై తల్లి బిడ్డ క్షేమంగా ఉండే అవకాశం ఉందని దిశా నిర్దేశం చేశారు. గర్భవతి



సమయంలో రక్తహీనత ఏర్పడకుండా రక్తం అభివృద్ధి చెందడానికి అవసరమైన ఆహార పదార్థాలను ముఖ్యంగా అంగన్వాడి కేంద్రంలో లభించే చిక్కీలు, ఉడికించిన కోడిగుడ్డు తినాలని చెప్పారు. ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాన్పుకు ఆసుపత్రికి వెళ్లడానికి 108 వాహనాన్ని, ప్రసవం అనంతరం ఇంటికి తిరిగి రావడానికి 102 వాహనాన్ని, అలాగే గ్రామాలలో సంచరించే 104 వాహనాన్ని వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ప్రసవానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రి లోనే చేయించుకోవాలని తద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యం సురక్షితంగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగరత్న, స్టాఫ్ నర్స్ సుమలత, ఎల్. టి భవాని, ఎంఎల్ హెచ్ పి లు మౌనిక, దివ్యభారతి, ప్రియాంక, ఫార్మసిస్ట్ హరిత, ఏఎన్ఎం నీలావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనెక్షన్‌కు.. కలెక్షన్ !

**మొదటి పేజీ తరువాయి**

ట్రాన్స్ ఫార్మర్లు అవసరం ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల పోందేందకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. నిబంధనలు ప్రకారం నిర్ణీత రుసుము చెల్లించినప్పటికి సకాలంలో ట్రాన్స్ ఫార్మర్లు అందించకుండా ఆధికారులు జాప్యం చేస్తున్నాట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.పలితంగా పంటలకు అవసరమైన సమయంలో నీరందక నీలువునా పంటల ఎండిపోతున్నాయి.. సాదరణంగా వ్యవసాయ కనెక్షన్ కోసం 15 హెచ్ పి 25 హెచ్. పి. ట్రాన్స్ ఫార్మర్లు కు ప్రభుత్వ రుసుము చెల్లిసై ఆధికారులు ట్రాన్స్ ఫార్మర్ ఎర్పాటు చేయాల్సివుంది కానీ ట్రాన్స్ ఫార్మర్ ఎర్పాటు చేయాలంటే అదనంగా రూ 50వేలు నుండి రూ.లక్ష వరకు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తు న్నాయి. రైతులు ట్రాన్స్ ఫార్మర్ కోసం డీడీ లు కట్టిన..పని పూర్తి కావాలంటే అడిగినంత ఇచ్చుకోవల్సిందే .ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసి వసూళ్లు చేయడం గమనార్హం..

### ఏసీబీ పట్టుబడిన మారని అధికారుల తీరు..

విద్యుత్ శాఖలో అవినీతి కంపుకోడుతోంది దోరికితే దొంగ.. లేదంటే దొర అన్నాట్లు విద్యుత్ శాఖ ఆధికారులు వ్యవహారి స్తున్నారు. అవినీతి అధికారులు. వ్యూహంలో కొందరు క్రింద స్థాయి ఉద్యోగుల బలైపోయిన సంఘటనలు ఉన్నాయి.. గత రెండు సంవత్సరాలు క్రితం ఒక అవినీతి అధికారి చెప్పిన మాటలకి క్రింద స్థాయి ఉద్యోగి ఏసీబీ కి పట్టుబడ్డ విషయం తెల్సిందే... ఈ మద్య ఏఈ చంద్రశేఖర్ రూ.30వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు కు పట్టుబడ్డారు అయిన గుత్తి విద్యుత్ శాఖలలో మరో కొందరు ఆధికారులు ఉద్యోగుల అక్రమ వసూళ్లు అడ్డు అదుపు లేకుండా పోయింది.

## ఫ్లెక్సీలు చించినంత మాత్రాన... మా అడుగు వెనక్కి పడదు

**- గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంత**



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం స్థానిక కసాపురం రోడ్డు రామలింగ కాంప్లెక్స్ దగ్గర జనసేన పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన "మేము సిద్ధం" ఫ్లెక్సీని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కావాలని పని కట్టుకొని చించి వేశారని, ఒకప్పుడు మా జనసేన పార్టీ లెక్కలోనే లేదని, ఇప్పుడు ఫ్లెక్సీలకే ప్యాంట్లు తడుపుకుంటున్నారని తీవ్రంగా వాసగిరి మణికంత ధ్వజమెత్తారు. ప్రశాంతంగా ఆరోగ్యకరమైనటువంటి పోటీ ఉండే గుంతకల్లు నియోజకవర్గంలో ఇలా ఫ్లెక్సీలు చించి దుశ్చర్యకు పాల్పడడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. తక్షణం పోలీసు అధికారులు ఈ విషయం గురించి దర్యాప్తు చేపట్టాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది అని ఆయన పేర్కొన్నారు.

## తూనికలు, కొలతలు శాఖ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ స్కేలకు ముద్రకలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని వ్యాపారస్తులు ప్రతి



సంవత్సరము కొలతలు మరియు తూనికలకు ఉపయోగించు ఎలక్ట్రికల్ స్కేల్ లకు మరియు కొలతలకు ఉపయోగించే పరికరాలకు సంవత్సరానికి ఒకసారి సరి చూసి ముద్రకలు తప్పనిసరిగా వేయించుకోవాలని తూనికల కొలతల శాఖఅధికారి వైజి శంకర్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని వ్యాపారస్తులకు వారం రోజుల కిందట ఎలక్ట్రికల్ స్కేల్ లకు మరి కొలతల పరికరాలకు ముద్రకలు వేసుకోవాలని నోటీసులు సర్వే చేయడం జరిగిందని అందులో భాగంగా శనివారం వాసవి కళ్యాణమండపంలో మండలంలోని ఎలక్ట్రికల్ స్కేల్ లకు మరియు కొలతల పరికరాలకు సరిచూసి ముద్రకలు వేయడం జరిగిందని, ఎవరైనా వ్యాపారస్తులు ముద్రకలు వేయించుకోకపోతే వారిపై కేసులు నమోదు చేస్తామని తూనికలు అధికారి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్స్ పటాన్ సమ్ షేర్, ప్రకాష్, రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులలో పోషకాహార లోపం వలన రక్తహీనత కలుగుతుందని , దీంతో తల్లి శిశువుల్లో ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, గర్భవతులు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. శనివారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన గర్భిణులకు డాక్టర్ పావని వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రమాద సంకేతాలు కలిగిన 59గర్భిణీలకు బిపి, షుగర్ తో పాటు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గర్భవతులకు పోషకాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. తరచూ వైద్య పరీక్షలు చేయించుకుని, క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సులు జినతున్నిసా, హిమబిందు, భారతి, ఏఎన్ఎం లు చాముండేశ్వరి, లలిత, పద్మావతి, సి ఓ భగవాన్ దాస్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్యుమెంట్స్ పోయినవి

మహమ్మద్ అస్మా, W/O మహమ్మద్ రఫీ, డి.నం. 15-1538-1, విజయనగర్ కాలనీ, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా, ఎస్.ఆర్.ఓ తాడిపత్రికి చెందిన నం. 457/2005 (ఎస్.నం. 1031లో సైట్ ప్లాట్ నెం. 72)లోని ఒరిజినల్ రిజిస్టర్డ్ , లింక్ డాక్యుమెంట్‌ను మరో ఇల్లు మారుతుండగా అ సమయంలో పోగొట్టుకు పోయినాయి ఎవరికైనా దొరికిన ఈ క్రింది నెంబర్ కు తెలియజేయండి. సెల్ నంబరు 9121070676

# యాత్ర -2 మూవీ ఒక అద్భుతం

## ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి.



గార్లదిన్నె మేజర్ న్యూస్ : యాత్ర–2 సినిమాను అద్భుతంగా తీసారని, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన మంచిని మరియు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పొలిటికల్ జర్నీని దర్శకుడు మహి వి రాఘవ కళ్లకు కట్టినట్లు తెరకెక్కించాడని ఎమ్మెల్యే దంపతులు ప్రశంసించారు. అనంతపురం నగరంలోని త్రివేణి థియేటర్ లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి ఎమ్మెల్యే దంపతులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు యాత్ర–2 సినిమాను తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ... సీఎం జగనన్న రాజకీయ జీవితం తెలుగు ప్రజలందరికీ సుపరి చిత మేనన్నారు. తండ్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో ఎదుర్కొన్న సంఘర్షణ, రాజకీయపరంగా ఎదుర్కొన్న అడ్డంకులను జగనన్న అధిగమించిన తీరును అభిమానులు మెచ్చేలా సినిమాలో చూపించడం హర్షించదగ్గ విషయమన్నారు. వైయస్ జగనన్న పాత్రలో హీరో జీవా ఒదిగిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మను శ్రీరామ్ రెడ్డి ఆలూరు ఏరి స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి కూడా ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించుకుందాం

## కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలో శనివారం తాడిపత్రి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో కొందరు మా కాలనీలో వాటర్ ట్యాంక్ శుభ్రపరచాలని పాచిపెట్టి నీరు వస్తున్నాయని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం నవరత్నాలు మాకు అందుతున్నాయి. వాలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి వాళ్ళ పింఛన్ పంపిణీ చేయడమే కాక పలానా పథకాలు ఉన్నాయని వాటిని సద్విని చేసుకోవాలని పోలవరం మహిళలు హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పథకాలు కావాలంటే మనం జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బ్రహ్మానంద రెడ్డి, బాల రమేష్ బాబు, పంచ కట్టు వెంకటరామిరెడ్డి, కొట్టే వెంకటరామిరెడ్డి, డిప్పుల్ శంకర్, రామానుజన్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో టీడీపీ చైతన్య రథాలు

**ప్రతి మండలానికి ఒక రథం**

**రథం పై సైకిల్.. వెనుక వినతుల బాక్స్**

**వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పరిటాల శ్రీరామ్**

**ఈనెల 14న సంజీవపురంలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి**

**కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరామ్ పిలుపు**



ధర్మవరం మేజర్ న్యూస్ : పాదయాత్ర ద్వారా సమస్యల్ని తెలుసుకొని ఒక ప్రత్యేక మ్యానిఫెస్టో రూపొందించిన ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఇప్పుడు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ధర్మవరం నియోజకవర్గానికి చైతన్య రథాల్ని తీసుకొస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ప్రజా సమస్యలను తెలుసుకుని.. అధికారంలోకి వచ్చాక వాటిని పరిష్కరించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో మీడియాతో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఒక్కో చైతన్య రథాన్ని తయారు చేసినట్టు చెప్పారు. ఈ చైతన్య రథం ద్వారా గ్రామాల్లో టీడీపీ తరుఫున విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు ప్రజల సమస్యల్ని తెలుసుకుంటామన్నారు. ఇంకా చాలా మంది ప్రజలు ధైర్యంగా మా ముందుకు వచ్చి సమస్యలు చెప్పలేకపోతున్నారని.. అందుకే అలాంటి వారి కోసం చైతన్య రథం వెనుక ఒ?క వినతుల బాక్స్ ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పాదయాత్రలో వినతులు అందించిన తరహాలో ఈ చైతన్య రథం ప్రతి గ్రామానికి వస్తుందని.. అప్పుడు మీ సమస్యల్ని వినతుల రూపంలో బాక్సుల్లో వేయాలని సూచించారు. చైతన్య రథంపై ఒక సైకిల్ ను ప్రదర్శించనునట్టు చెప్పారు. దీనికి బలమైన కారణం ఉందని కూడా శ్రీరామ్ చెప్పారు. అంతే కాకుండా గతంలో తెలుగుదేశం పార్టీ ఓటమి తరువాత చాలా చోట్ల సైకిళ్లను తొక్కిస్తూ.. హేలన చేస్తూ అవమానించారని.. అందుకే ఇప్పుడు సైకిల్ మళ్లీ గర్వంగా వస్తోందని చెప్పేందుకే ఇది ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ సైకిల్ ను ఇక దించమని.. గర్వంగా సైకిల్ మీదనే అధికారంలోకి వస్తామని చెప్పేందుకు ఇలా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. గతంలో ధర్మవరం నియోజకవర్గంలో మేము టీడీపీ అని చెప్పే రోజుల దగ్గరి నుంచి పోరాటానికి సంసిద్ధం అని చెప్పే వరకు తీసుకొచ్చామన్నారు. ఎక్కడా భయపడకుండా తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. తనపై వ్యతిరేకంగా వస్తున్న వార్తల మీద ఆయన స్పందించారు. శ్రీరామ్ ఎవరి మీద పడి దోచుకోలేదని.. కొందరు నాయకుల్ని ఉద్దేశించి రాస్తున్నారని.. ఇలాంటివి వచ్చినప్పుడు నేనంటే ఏంటనేది కూడా తెలుస్తుందన్నారు..

**ఈనెల 14న సంజీవపురంకి నారా భువనేశ్వరమ్మ..**

నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఈనెల 14న బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామానికి నారా భువనేశ్వరమ్మ వస్తున్నటు శ్రీరామ్ తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ తర్వాత చాలా మంది రాష్ట్రంలో ప్రాణాలు కోల్పోయారని.. వారిని ఓదార్చి ఆదుకునే క్రమంలో భువనేశ్వరమ్మ ఈ యాత్ర చేపట్టారన్నారు. గతంలో ఎప్పుడూ రాజకీయాల్లో జోక్యం చేసుకోని భువనేశ్వరమ్మ ఇలా బయటకు వస్తున్నారంటే..ఇది వైసీపీ నాయకుల అరాచకం వలనేనన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాల్ని ఆదుకునేందుకు తానే స్వయంగా వస్తున్నారన్నారు. ఈ యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు శంఖారావం పేరుతో నారా లోకేష్ మరోసారి ప్రజా బాట పట్టారని శ్రీరామ్ అన్నారు. గతంలో యువగళం పాదయాత్ర ద్వారా లోకేష్ అన్ని వర్గాలను కలుసుకుని వారిలో ధైర్యం నింపారన్నారు. ఆయన పాదయాత్ర ద్వారానే ప్రజలు ఎన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారన్నది తెలిసిందన్నారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఆ పాదయాత్రకు కొంత బ్రేక్ పడిందన్నారు. ఆ తర్వాతి పరిణామాలతో హడావుడిగా యాత్ర ముగించాల్సి వచ్చిందన్నారు. అందుకే పాదయాత్ర చేయని నియోజకవర్గాల మీదుగా ఇప్పుడు శంఖారావం ఉంటుందన్నారు. ప్రతి రోజు మూడు నియోజకవర్గాల చొప్పున లోకేష్ పర్యటిస్తారని.. ఇది కచ్చితంగా ఎన్నికల శంఖారావం అవుతుందని శ్రీరామ్ అన్నారు. లోకేష్ ఈ ప్రకటన చేసిన తర్వాత వైసీపీలో గుబులు రేగుతోందని కామెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, తలారి బాబు, నాగూర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలి

మొదటి పేజీ తరువాయి

తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జడ్జిలు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ వి.దుర్గాప్రసాద్ రావు, జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ డా. కే.మన్మధరావు, జస్టిస్ కే.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ బి.శ్యామసుందర్, చెన్నై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్, అడ్వకేట్ ఎస్.ప్రభాకరన్, ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు, ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.రామజగదీశ్వర రావు, అనంతపురం జిల్లా, సెషన్స్ జడ్జ్ జి.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.విశ్వనాథరెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ మరియు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఏ.రామిరెడ్డి, సీనియర్ అడ్వకేట్ గురు ప్రసాద్, సీనియర్, యువ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా 'ఇంపార్టెన్స్ ఆఫ్ ఎథిక్స్ ఇన్ లీగల్ ప్రొఫెషన్' అనే అంశంపై ప్రసంగించారు. గౌరవ జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా మాట్లాడుతూ న్యాయవాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలన్నారు. కక్షిదారులకు న్యాయం అందించే అంశంలో న్యాయవాదులు, న్యాయమూర్తులకు సమానమైన పాత్ర ఉంటుందని పేర్కొన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు వేర్వేరు కాదని, ఇరువురూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. గత రెండు, మూడు దశాబ్దాల కిందట న్యాయవాదులే ప్రజా ప్రతినిధులుగా, కీలకమైన రంగాల్లో రాణించేవారని, కారణం న్యాయవాద వృత్తి పట్ల ప్రజలకు ఉన్న గౌరవం, నమ్మకం అలాంటిదని, తాజాగా యువ న్యాయవాదులు ఆ తరహా నైతిక విలువలు పెంపొందించుకోవాలని కోరారు. సామాజిక స్పృహతో పాటు నైతిక విలువలు పెంపొందించుకుంటేనే న్యాయవాదులు వృత్తిలో రాణిస్తారన్నారు. సమాజంలో అత్యంత విలువైన, సమాజ సేవకు దోహదపడే న్యాయవాద వృత్తిలో నైతిక విలువలు పాటించడం ముఖ్యమన్నారు. వృత్తిలో అత్యున్నతంగా ఎదగడానికి ఎలాంటి సత్వర మార్గాలు లేవని, అవి కేవలం తాత్కాలికంగా మాత్రమే ఉపశమనం కలుగుతుందని, సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో కృషి చేస్తేనే విజయం సిద్ధిస్తుందన్నారు. అంతిమంగా ఉత్తమ న్యాయవాదిగా గుర్తింపు దక్కితేనే



వృత్తిలో సఫలీకృతమైనట్లు భావించాలన్నారు. మనకు కక్షిదారుడు (క్లైయింట్) ముఖ్యం కావచ్చు. కానీ మనం వాదిస్తున్న కేసు కచ్చితమైనదా? కాదా? అనే అంశం మనకు మాత్రమే తెలుస్తుందన్నారు. న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడుకున్న పని అని, కేసు లోతుల్లోని వివరాలు తెలుసుకునేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులకు పలు ప్రశ్నలు వేస్తుంటారని, ప్రశ్నలు వేసిన కారణంగా కోర్టు తమకు వ్యతిరేకంగా ఉందని న్యాయవాదులు భావించకూడదన్నారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తులు.. తీర్పులిచ్చే విషయంలో తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారని పేర్కొన్నారు. తమ తీర్పుల ద్వారా కక్షిదారులకు అన్యాయం జరగకూడదని భావిస్తుంటారని తెలిపారు. తీర్పు చెప్పడం తేలికైన విషయం కాదని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా 'ఎఫెక్టివ్ కోర్టు రూమ్ అడ్వొకసీ' అనే అంశంపై మాట్లాడుతూ.. సమర్థవంతమైన న్యాయవాదం దక్కాలంటే చట్టం దృష్టిలో అందరూ సమానమేనని భావనతో న్యాయవాదులు వృత్తిని ఆరంభించాలన్నారు. కేసు గురించి న్యాయమూర్తిని కేవలం 4 నుంచి 5 నిమిషాల్లోనే ఒప్పించగలిగే సామర్థ్యం ఉండాలన్నారు. ప్రస్తుత కాలంలో న్యాయవాదులు కట్, కాపీ, పేస్ట్ విధానం వినియోగిస్తున్నారని, ఈ తరహా విధానంతో సబ్జెక్టు పట్ల నిష్ణాతులు కాలేరని, కృత్రిమంగా మేథస్సు వినియోగించకుండా వృత్తి పట్ల అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఎంత ఎక్కువ అభ్యసనం చేస్తే అంతే స్థాయిలో వృత్తిలో రాణిస్తామన్నారు.

ఓపిక, సహనం ఉంటేనే జీవితంలో విజయం సాధిస్తామని యువ న్యాయవాదులకు దిశానిర్దేశం చేశారు. న్యాయవాద వృత్తి స్వతంత్రమైనదని, ఈ వృత్తిలో స్థిరపడిన వారు ఒకరి కింద పనిచేయాల్సిన అవసరం లేదన్నారు. స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోవచ్చునన్నారు. గెలుపు, ఓటములను పక్కనపెట్టి యువ న్యాయవాదులు ఎలాంటి బెరకు, ఆందోళన గురికాకుండా



తాను నిర్వహించే మొదటి కోర్టుకు వచ్చి వాదనలు వినిపించవచ్చునన్నారు.

ఈ సందర్భంగా న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి 'రూల్ ఆఫ్ లా అండ్ రోల్ ఆఫ్ అడ్వకేట్స్ ఇన్ బిల్డింగ్ ప్రాస్పెరస్ భారత్' అంశంపై మాట్లాడుతూ.. 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతం సుసంపన్నంగా వర్ధిల్లాలి అంటే చట్టం అందరికీ సమానంతో పాటు, భారత దేశ నిర్మాణంలో న్యాయవాదులు ప్రముఖ పాత్ర పోషించాలని స్పష్టం చేశారు. సుసంపన్నమైన భారత్ నిర్మాణంలో న్యాయవాదుల పాత్ర ఎంతో ఉందన్నారు.

సుప్రీం కోర్టు, హైకోర్టు పేర్కొన్న గత తీర్పులను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. 2,450 తీర్పులు 60 వేల కేసులకు పరిష్కారం దక్కడమే ఇందుకు తార్కాణం. నిర్దేశించిన లక్ష్యాన్ని అదే రోజు పూర్తి చేయాలని, వాయిదా విధానం మంచిది కాదని, ఏ రోజుకారోజు లక్ష్యాన్ని పూర్తి చేస్తే విజయం తప్పనిసరిగా సిద్ధిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం పెంపుదల, వ్యవసాయాభివృద్ధి, ఆర్థిక సంక్షేమంతో పాటు అందరికీ సమాన న్యాయం దక్కాలి. ఇందుకు న్యాయవాదులు నడుంబిగించాలన్నారు.

అనంతరం సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా దంపతులను శాలువా కప్పి మెమొంటో అందించి చెన్నై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ %ఠ% అడ్వకేట్ ఎస్.ప్రభాకరన్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ మరియు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఏ.రామిరెడ్డి, తదితరులు ఘనంగా సత్కరించారు. తదనంతరం న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి లను కూడా ఘనంగా సన్మానించారు. చివరగా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జడ్జిలకు నంది విగ్రహాలను అందించి జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.

## వేరుశనగ పంటను పరిశీలించిన మాజీ మంత్రి పరిటాల సునీత...



రామగిరి మేజర్ న్యూస్ : రామగిరి మండలం కేజీ కుంట గ్రామం లో శనివారం మాజీ మంత్రి పరిటాల సునీత వేరుశనగ పంటను పరిశీలించారు రైతు నడిమింటి శివ తన పొలంలో వేరుశనగ పంటను సాగు చేయగా దిగుబడి రాక తొలగిస్తున్న విషయం తెలిసి కూలీలతో కలిసి పంటను పరిశీలించారు .మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇటువంటి పంట నష్టపోయిన రైతులను గుర్తించి పంట నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ఆర్జెడి వెంకట కృష్ణారెడ్డి విశేష కృషి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ ఏపీ మోడల్ స్కూల్, సీబీఎస్ఈ జాయింట్ డైరెక్టర్ గా వెళుతున్న మార్తాల వెంకట కృష్ణారెడ్డిని వివిధ సంఘాల ఉపాధ్యా య బృందం తోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ శనివారం కడపలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. దాదాపు ఐదు సంవత్సరాల పాటు ఆర్జేడిగా విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విశేష కృషి చేశారని ఈ సందర్భంగా వారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యా క్షేత్రంలోని అధికారులందరికీ మార్గ నిర్దేశం చేయడంలో ఆయనకు సాటి మరొకరు లేరన్నారు. వృత్తి నందు క్రమశిక్షణ, పారదర్శకత, నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిత్వం ఆయనదన్నారు. ఈ సందర్భంగా మార్థాల వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన వృత్తి నిర్వహణలో సహకరించిన విద్యాశాఖ అధికారులతో పాటు అన్ని విభాగాల అధికారులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, వేణుగోపాలరావు, అనంతపురం జిల్లా వైఎస్ఆర్పిపి నాయకులు ఓబుళపతి, కడప వైఎస్ఆర్టిఎఫ్ నాయకులు ప్రసాద్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ, స్కౌట్ అధికారులు వెంకటసుబ్బయ్య, శంకర్ రెడ్డి, బాలసుందరం, లక్ష్మీకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ధర్మవరం పట్టణము లోని పలువురకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్టణానికి చెందిన కాకి శ్రీనివాసులు కు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల రూపాయలు, ముదిగుబ్బ మం డలం ఎం కొట్టాల గ్రామానికి చెందిన బి సుజాతకు ఒక లక్ష రూపాయలు, పట్టణంలోని ఎర్రగుంటలో మిలటరీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 50 వేల రూపాయలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేస్తూ, నియోజక వర్గ ప్రజలకు అండదండలుగా ఎల్లప్పుడూ ఉంటానని తెలిపారు.

## నూతన డిఈఓకు శుభాకాంక్షలు తెలిపిన ఆపస్ నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన వరలక్ష్మీని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) అనంతపురం జిల్లా కమిటీ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఆపస్ సంఘం డిఈఓకు అన్ని విధాల సహకరిస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర సలహాదారులు టి. వెంకటేశ్వర ప్రసాద్ ,రాష్ట్ర కార్యదర్శి బి. రాజేంద్రప్రసాద్ అనంతపురం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కళ్యాణి, ప్రధాన కార్య దర్శి ఎర్రి స్వామి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారా యణస్వామి, సీనియర్ నాయకులు భాస్కరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, సత్యసాయి జిల్లా కార్యదర్శి రమేష్, ఫిలాసఫీ లెక్చరర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ యాత్ర అంటే వైసీపీలో వణుకు కనిపిస్తుంది..?

- మొన్న యువగళంతో చరిత్ర సృష్టించారు
- ఇప్పుడు శంఖారావంతో.. వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు
- మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు...



**రామగిరి మేజర్ న్యూస్:** నారా లోకేష్ ఏ యాత్ర చేపట్టినా వైసీపీలో వణుకు కనిపిస్తుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల శంఖారావం పేరుతో లోకేష్ మరో యాత్రకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఆమె వెంకటాపురంలోని తన నివాసంలో శనివారం మీడియాతో మాట్లాడారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్లో ఒక ధైర్యం నింపారన్నారు. వైసీపీ ఎన్నో అడ్డంకులు సృష్టించినా ఏమాత్రం వెనక్కు తగ్గకుండా సుదీర్ఘ పాదయాత్ర చేశారన్నారు. ఇప్పుడు కాస్త విరామం తర్వాత లోకేష్ శంఖారావం పేరుతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారన్నారు. ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటిస్తారని చెప్పారు. ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో శంఖారావం ఉంటుందన్నారు. శంఖారావం ద్వారా బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తారన్నారు. వైఎస్సార్‌సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేస్తే ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఇప్పుడు శంఖారావంకి కూడా అదే స్థాయిలో స్పందన ఉంటుందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా లేని వర్గం అంటూ రాష్ట్రంలో లేదన్నారు. ఎప్పుడెప్పుడు ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామా అన్న ఉద్దేశ్యంతో ప్రజలు ఉన్నారన్నారు. ప్రస్తుతం ప్రజలంతా టీడీపీ పాలన కోసం ఎదురు చూస్తున్నారని.. మరీ ముఖ్యంగా లోకేష్ నాయకత్వంపై ఎంతో నమ్మకంగా ఉన్నారన్నారు. ఇప్పటికే ఓటమి భయంతో ఉన్న వైసీపీ నేతలకు ఇప్పుడు శంఖారావం యాత్ర ప్రటించినప్పటి నుంచి నిద్ర పట్టడం లేదని పరిటాల సునీత విమర్శించారు. ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రంగయ్య, చెన్నేకొత్తపల్లి తెదేపా మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, కిష్టప్ప, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య సీతారాముల కళ్యాణోత్స ప్రచార రథయాత్ర



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఈ నెల 21న కదిరి పట్టణ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల మైదానంలో కదిరి సేవా భారతి ఆధ్వర్యంలో శ్రీఅయోధ్య సీతారాముల కళ్యాణోత్సవం శుభకార్యముకు గ్రామీణ ప్రాంతాల నుండి తరలిరావాలని, 11 మండలాల్లో రదయాత్రతో ప్రచారం చేపట్టా రని, అందులో భాగంగా శనివారం అమడగూరు మండలం నుండి మండల పరిధిలోని ఎంబి క్రాస్, వేమారెడ్డిపల్లి, ఆకుతోటపల్లి,జగ్రికుంటపల్లి నుండి ఓడిచెరువు మండల కేంద్రానికి చేరుకొంది. సేవా భారతి కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, పూలప్ప, సుబ్బ రాజు, డప్పు నరేష్,సౌదీ నాగరాజు తదితరులు సీతారాముల విగ్రహాలకు పూలహారాలు వేసి భక్తిశ్రద్ధాలతో పూజలు నిర్వహించారు. భజన మండలి కళాకారులు రథం ముందు భక్తిగీతాలు ఆలపిస్తూ మీదుగా పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మామిళ్లకుంట్లపల్లిలో భక్తులు కాయకర్పూరం సమర్పిం చారు. కుసుమవారిపల్లి రాత్రి ఈశ్వరిమాత ఆలయం వద్ద భజన కార్యక్రమం నిర్వహించారు. 11 వ తేది ఉదయం దిగువపల్లి నుండి గాజుకుం టపల్లి, వణుకు వారిపల్లి, మిట్టపల్లి గ్రామాల మీదుగా అయోధ్య శ్రీరాముల రదయాత్ర కొనసాగించి నల్లమాడ మండలంలోని పులగంపల్లికి చేరుకొంటుందని ధర్మజాగారణ, సేవా భారతి కార్యవర్గసభ్యులు తెలిపారు. భజన కళాకారులు సుబ్బరాజు, పూజారి వెంకటరమణ,నాగప్ప,నరేష్, కుళ్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు. అయోధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్ర మంలో ప్రవచకర్త శ్రీ చాగంటి కోటేశ్వరరావు పాల్గొని ప్రవచనాలు భోధిస్తారని తెలిపారు.

## సంక్షేమ పథకాల ఆరాధ్యుడు జగన్‌ని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

### - రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ నళిని రంగేగౌడు



**మడకశిర మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాల ఆరాధ్యుడు పేదల పెన్నిధి జగన్ ను మరో మరో మారు ముఖ్యమంత్రి ని చేసుకొని ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గా నిలుపుదామని రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్పర్సన్ డాక్టర్ నళిని రంగేగౌడ్ ప్రజలను ఉద్దేశించి పిలుపుని చ్చారు.శనివారం మండల పరిధిలోని చంద్రకచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తొలుత గ్రామంలో ప్రముఖ ఆధ్యాత్మిక ఆలయంగా ఖ్యాతి గడించిన అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్క ప్పతో పాటు పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అంతరం గ్రామంలో ప్రతి వీధి వీధి తిరుగుతూ గడపగడపకు వెళుతూ పాలక ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని చేపడుతూ ముందుకు సాగారు. సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతూ అర్హులైన అందరికీ అందాలంటే మరోమారు జగనన్నను అధికారంలో కూర్చోబెట్టాల్సిన అవసరం ప్రజానికం పై వుందనిపేర్కొన్నారు. మోసపూరిత కుట్రలతో ప్రతిపక్షాలు త్వరలో జరగను న్న ఎన్నికలవేళ ప్రజా క్షేత్రంలోకి వస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా వుండి జగన్కు అండగా నిలిచి ఆయన ఆశీర్వాదంతో ఎన్నికల బరిలో నిలిచిన ఈరలక్కప్పను,ఎంపీ అభ్యర్థి శాంతమ్మను ఇరువురి ఆశీర్వదించి అఖండమెజార్టీతో గెలుపును బహుమతిగా ఇవ్వాలని ఈ సంధర్భంగా కోరారు.జగనన్న ఆశీర్వాదంతో మీ ముందుకు వచ్చాను మీ బిడ్డగా, కుటుంబ సభ్యుడిగా భావించిఎన్నికలసమయంలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలి మీకు నిరంతరం అండగా వుండి సేవ చేసేభాగ్యం కల్పించాలని సమన్వయకర్త ఈరలకప్ప గ్రామీణ ప్రజల ను పలకరిస్తూ ముందుకు సాగారు.ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి నర్సేగౌడు , మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రవిశేఖర్ రెడ్డి,వైసీ గోవర్ధన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్,వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, నాగరాజ్ గౌడ్, బాలకృష్ణారెడ్డి, రేకులంట తిమ్మప్ప,మడకశిర మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐ, ఎస్ఐలకు సన్మానం..



అగళి మేజర్ న్యూస్: మడకశిర సర్కిల్ అప్ గ్రేడ్ సిఐ మనోహర్, అగళి ఎస్సై వీరేష్ లను అగళి మండలానికి చెందిన పలువురు నాయకులు శనివారం పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. మడకశిర సర్కిల్ అప్ గ్రేడ్ నూతన సిఐ మనోహర్ ను, మరియు అగళి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై వీరేష్ లను కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంజునాథ్ అంతరాష్ట్ర కోఆర్డినేటర్, రమేష్ సత్యసాయి జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు, శివకుమార్ అగళి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు అనే వ్యాక్సిన్‌తో వైసీపీ వైరస్ను తరిమేద్దాం



ధర్మవరం మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల లో ఓటు అనే వ్యాక్సిన్తో రాష్ట్రానికి పట్టిన వైసీపీ వైరస్ ను తరిమేసీ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొద్దామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షు డు పరిశేసుధాకర్లు పేర్కొన్నారు. పట్టణంలోని 3వ వార్డులో టీడీపీ పట్టణ ప్రచార కమిటి ఆధ్వర్యం లోశనివారం బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికివెళ్లి మిని మ్యానిపే స్టో పథకాలను వివరించడంతోపాటు వార్డులో ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. రాష్ట్రంలో సుస్థిరమైన పాలన కోసం టీడీపీ, జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావలన్నారు. రాష్ట్రం లో వైసీపీ అధికారం లోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు అధికమయ్యాయన్నారు. ప్రతిపక్షపార్టీల నాయకులపై దాడులు, దౌర్జన్యాలు చేయడం లో ఉన్న శ్రద్ద రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామన్న ఆలోచన లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమనేనిప్రసా దా నాయుడు, రాళ్లపల్లిషరీప్, జిలకరశీన, అం బటిసనత్, కరెంటు ఆది, మాదనసుబ్బయ్య, గోసల శ్రీరాములు, బడిగింజల రమణ, బీరే శీన, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే బీసీలకు రాజ్యాధికారం..!

**– త్వరలో బత్తలపల్లిలో జయహో బీసీ సదస్సు..**



బత్తలపల్లి మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీల హక్కులను కాలు రాస్తున్నారని.. బీసీలు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగడితే.. అక్రమ కేసులు బనాయించి వైకాపా ప్రభుత్వం అనగదొక్కు తోందని బిసి సెల్ నేతలు ఆరోపించారు. శనివారం బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో త్వరలో ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సు బత్తలపల్లి లో నిర్వహణపై బత్తలపల్లి ,తాడిమర్రి మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ బీసీ సంఘం నేతలు సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో కుమ్మర శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మదనపు పోతల య్య, కురవ సాధికార రాష్ట్ర మెంబర్ ఎల్లప్ప, ధర్మవరం నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, బీసీ సెల్ నియోజవర్గ అధికార ప్రతినిధి సాంబ, తెలుగు యువత దేరంగుల ప్రతాప్, బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రవి, మాజీ ఎంపీటీసీ అశ్వత్, యాదవ సాధికార సమితి హిందూపురం పార్లమెంటు కన్వీనర్ ఆంజనేయులు, బత్తలపల్లి బీసీ సెల్ అధ్యక్షుడు సూరి, చిట్రా నాగభూషణ, వడ్డే ప్రతాప్ ,వడ్డే రాజా,అక్కులప్ప,బోయ శ్రీనివాసులు, శ్రీశైలం చంద్రశేఖర్ గౌడ్, బూతు కన్వీనర్ పర్వతయ్య ,మారుతి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ..





ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మొదటి ఏపీ చేనేత కార్మిక సంఘం మహాసభ సోమందేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమానికి విచ్చేసిన పలువురు చేనేత సమస్యలపై తీసుకోవలసిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి నాగ స్వామి, పిల్లలమర్రి నాగేశ్వరరా వు, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ సమక్షంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకో వడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా పోలా లక్ష్మీనారాయణ, విజయ భాస్కర్, చెట్ట రవి వర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుడుగ వెంకట నారాయణ, గౌరవాధ్యక్షులుగా వెంకటస్వా మి, సహాయ కార్యదర్శులుగా చెన్నంపల్లి శ్రీనివాసులు శ్రీ కేశవ కోశాధికారిగా మల్లికార్జునతో పాటు 25మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఎంపికైన వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న చేనేత పరిశ్రమను కాపాడుకుంటూ, చేనేత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు సల్పి, చేనేత అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.

## సత్తా చాటుతున్న శ్రీ సత్యసాయి జిల్లా హాకీ జట్టు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కర్నూల్ లో జరుగుతున్న 13వ సబ్ జూనియర్ పోటీల్లో రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో సత్యసాయి జిల్లా ప్రకాశం జిల్లా పై 2-1 గోల్స్ తేడాతోను, గుంటూరు జిల్లా పై 4-1 గోల్స్ తేడాతో విజయం సాధించిందని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్ తెలిపారు. వారు మాట్లాడుతూ తదుపరి లీగ్ మ్యాచ్లో జిల్లా జట్టు వెస్ట్ గోదావరి జిల్లా జట్టుతో తలపడునున్నదని వారు తెలిపారు. మొత్తం మీద సెమీఫైనల్ లోకి చేరుకోవడం పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం హాకీ జట్లను సూర్య ప్రకాష్‌తో పాటు పలువురు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.



# రాష్ట్ర భవిష్యత్ మార్చేలా మీ తొలి ఓటు పడాలి

**– ఈ ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో గుర్తించండి**

**– మీ భవిష్యత్ కు ఎవరు మంచి చేస్తారో ఆలోచించండి**

**– కొత్త ఓటర్లకు ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి**



ధర్మవరం మేజర్ న్యూస్ : రాష్ట్ర భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని.. ఈ ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో ఒకసారి ఆలోచించా లని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించా రు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన కొంతమంది విద్యార్థులు, కొత్త ఓటర్లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. విద్యారంగంలో ఎదురవుతున్న సవాళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలల్లో, ఉద్యోగాన్వేషణలో ఎదరవుతున్న ఇబ్బందుల గురించి ఆరా తీశారు. అలాగే ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న ఓటర్లకు శ్రీరామ్ కొన్ని సూచనలు చేశారు. రాష్ట్రాన్ని మార్చాలన్నా.. ప్రభుత్వాల్ని గద్దె దించా లన్నా.. అందలం ఎక్కించాలన్నా అది ఒక్క యువత చేతుల్లోనే ఉం దన్నారు. ఈ ఐదేళ్లలో యువత చాలా ఇబ్బందులు పడిందన్నారు. పరిశ్రమలు రాక, ఉద్యోగాల కల్పన లేక రాష్ట్రం అధోగతి పాలైం దన్నారు. అందుకే చాలా మంది యువత పక్క రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వెళ్తున్నారని శ్రీరామ్ అన్నారు. ఈ రాష్ట్రానికి ఎవైనా కంపెనీలు రావాలంటే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలకు కప్పం కట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. అందుకే పారిశ్రామిక వేత్తలంతా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వైపు చూస్తున్నారన్నారు. అదే చంద్రబాబు పాలనలో ఏదైనా సరే సింగిల్ డెస్క్ పాలసీతో పరిశ్రమల్ని ఆహ్వానించి వారిని ప్రోత్సహించారన్నారు. దాని ఫలితమే కియాలాంటి పరిశ్రమలని అన్నారు. 2019లో చంద్రబాబు ముఖ్యమంత్రి కాకపోవడం వలన రాష్ట్రానికి చాలా నష్టం జరిగిందన్నారు. మరోసారి ఇలాంటి నష్టం జరగకుండా తొలిసారి ఓటు వేస్తున్న వారంతా తెలుగుదేశం పార్టీకి వేసి గెలిపించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యువత కూడా తాము తెలుగుదేశం పార్టీ వెంటే ఉంటామని స్పష్టం చేశారు.

## రక్తదానం మరొకరికి ప్రాణ ప్రాణదానం అవుతుంది - డిపిటిఓ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని డిపిటిఓ మధుసూదన్, రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము, యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరములకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డిపిటిఓ మధుసూదన్, డాక్టర్ నరసింహులు, డిపో మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ రక్తదానం అవసరమున్నవారికి నేడు రక్తదానం ఇచ్చిన వారు మానవతా విలువలను పెంచడం జరిగిందని తెలిపారు. ప్రమాదంలో క్షతగాత్రులకు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు రక్తం ఎంతో అవసర మని తెలిపారు. కుల మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఈ రక్తదానం నేటి సమాజంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని వారు తెలిపారు. ఇటువంటి శిబిరాలు నిర్వహించు ఇండియన్ రెడ్ క్రాస్ వారికి డిపో మేనేజర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లకు, కండక్టర్లకు, మెకానికులకు, కార్యాలయ సిబ్బందికు కంటి డాక్టర్ నరసింహులు చే కంటి వైద్య చికిత్సలను అందించి తగిన జాగ్రత్తలు సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ కంటిపట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలని, నిర్లక్ష్యం లేకుండా కంటిని కాపాడుకోవాలని తెలిపారు. అదేవిధంగా నేత్రదానం చేయడం నేటి సమాజంలో ఎంతో అవసరమని తెలిపారు. తదుపరి డిపో మేనేజర్ యువర్ ఫౌండేషన్ వారికి ఆర్టీసీ సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో 75 మంది కంటి వైద్య చికిత్సలను పొందడం జరిగిందని, అదేవిధంగా 30 మంది రక్తదానం చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్, అధ్యక్షులు డాక్టర్ నరసింహులు, డైరెక్టర్ డాక్టర్ సత్య నిర్ధారన్, యువర్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శు లు షీలా నాగేంద్ర, జయరాం, కోశాధి కారి బండి నాగరాజు, మాజీ అధ్యక్షులు వై కే శ్రీనివాసులు, ఓవి ప్రసాద్ గొర్రె రమేష్ బాబు సత్రశాల మల్లికార్జున, ట్రాఫిక్ ఇంచార్జ్ వెంకటేశులు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఉషశ్రీ చరణ్ పర్యటనను అడ్డుకున్న సిపిఎం



గోరంట్ల, మేజర్ న్యూస్ : పాలసముద్రం గ్రామపంచాయతీకి చెందిన ఇల్లు లేని నిరుపేదలు గత ఎనిమిది నెలల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో పేదల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి గుడిసెలు వేసుకొని తల్లి పిల్లలతో నివాసం ఉంటున్నారు. ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఉషశ్రీ భర్త చరణ్ పాలసముద్రం గ్రామ పర్యటనకు రావడంతో విషయం తెలుసుకున్న పేదలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య అధ్యక్షతన గుడిసెలు వేసుకున్న స్థలం నుండి ర్యాలీగా వెళ్లి పాలసముద్రం గ్రామంలో చరణ్ పర్యటనను అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పేదల సమస్యలను చరణ్ దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్లడం జరిగింది. గుడిసెలు వేసుకున్న నివాసం ఉంటున్న పేదలకు స్థానిక నాయకుల అండదండలతో స్థానిక రెవెన్యూ అధికారి అనేక ఇబ్బందులు సృష్టిస్తున్నారని అందులో ప్రధానంగా త్రాగునీరు, అమ్మే వాహనదారులకు అడ్డంకుల సృష్టిస్తున్నారని ఇటుకల ఫ్యాక్టరీ యజమానులకు మరియు ఇసుకతోలే ఎద్దుల బండ్ల వ్యాపారస్తులకు భయపెట్టి త్రాగునీరు ఇవ్వకుండా గృహ నిర్మాణ చేపట్టకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తమ బాధను వ్యక్తం చేశారు. అదేవిధంగా దరఖాస్తు చేసుకున్న పేదలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్లైన్ నందు నమోదు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన పడ్డారు. తక్షణం మా బాధలను తెంచే ఇంటి పట్టాల మంజూరు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన చరణ్ ఎన్నికల తర్వాత ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ఇండ్ల స్థలాల సాధన కమిటీ కార్యదర్శి వజీర్, సభ్యులు అంజలి, వెంకట లక్ష్మమ్మ, ప్యారిమా, శాతాజ్, ఓంకార్, లక్ష్మీనారాయణ, స్వర్ణలత, అశ్వత్తమ్మ, లక్ష్మీదేవమ్మ, నంజుండప్ప పాల్గొన్నారు.

## దప్పు కళాకారులకు దప్పులు అందజేసిన పాటూరి

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం మల్లాపల్లి పంచాయతీ కలగేరి గ్రామంలో డప్పు కళాకారులకు నూతనంగా 25 డప్పులను సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి తన సొంత ఖర్చులతో డప్పు కళాకారులకు అందజేశారు. ఈయనతో పాటుగా వారి సోదరులు పాటూరి లక్ష్మి రెడ్డి, శివశంకర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, నాగిరెడ్డి, ఆదిమూర్తి, పరందమారెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జయరాములు, రవి, వార్డు మెంబెర్ సోము, డప్పు కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం డప్పు కళాకారులు పాటూరి శంకరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# పల్లెకు పోదాం పేరిట గ్రామాల్లో భాజపా పర్యటన

అగళి మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 9 నుంచి రాష్ట్రంలో ఉన్న 21 వేల గ్రామాల్లో పల్లెకు పోదాం పేరిట కార్యక్రమంలో భాగంగా అగళి మండలంలో శనివారం బిజెపి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా అగళి గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి బిజెపికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ సం దర్భంగా అగళి పంచాయతీలోని బూత్ నంబర్ 173, 174, 175, 176 బూత్‌లలో పర్యటిస్తూ ఇక్కడి స్థానిక సమస్యలను తెలుసుకుంటూ నివేదికలను పార్టీ నాయకత్వానికి అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలోకి ప్రజలను ఆహ్వానించడం జరిగింది. జిల్లా పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమణమూర్తి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో 400 పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి పార్టీ 175 అసెంబ్లీ 25 ఎంపీ స్థానాలకు పోటీ చేయాలని బిజెపి నాయకత్వం నిర్ణయించిందన్నారు. రాబోవు ఎన్నికల్లో మరొక్కసారి కేంద్రంలో మోదీని ప్రధానిని చేయడం, రాష్ట్రంలో బిజెపిని ఒక్కసారి అవకాశం కల్పించే విధంగా నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ పల్లెకు పోదాం పేరిట గ్రామాల్లో



ఇంటింటికి తిరగాలని బిజెపి రాష్ట్ర నాయకత్వం నిర్ణయిం చిందన్నారు. గడిచిన పదేళ్లలో బిజెపి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి లబ్ధి చేకూర్చింది, వైయస్సార్ ప్రభుత్వ వైఫల్యాలను ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమణమూర్తి, అసెంబ్లీ కన్వీనర్ హనుమం తరాయప్ప, కో కన్వీనర్ బసవరాజు,సీనియర్ నాయకుడు ఈరచి క్కప్ప, జిల్లా ఎస్టీ మోర్చా ప్రెసిడెంట్ ఆనంద్ నాయక్ ,మండలా ధ్యక్షుడు అశోక్, అసెంబ్లీ విస్తారక్ అశోక్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, పార్టీ కార్యకర్త సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు పోదాం క్యాలెండర్లు ఆవిష్కరణ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు పల్లెకు పోదాం కార్యక్రమంకు సం బంధించిన క్యాలెండర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. నిర్వహిస్తున్న బిజెపి నాయకులు. మండలంలోని వెలిచె ల మల, వడ్డిపల్లి, గౌక నపల్లి, దిన్నేమీద పల్లి, టిఎన్. పల్లి, జవకల, నల్లగుట్ల పల్లి గ్రామా లలో ఇంటింటికి తిరిగి క్యాలెం డర్లు, పోస్టర్ల పంపిణీ నీ మండల అధ్యక్షులు నీలం చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన చేపట్టి.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలను వివరిం చారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షలు నీలం చంద్రమోహన్ రెడ్డి , ప్రదాన కార్యదర్శి సగిలి నాగరాజు , కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ గురివిరెడ్డి, కదిరి రెడ్డి , కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమి వుల్లా, సీనియర్ నాయకులు రవీంద్ర పాల్గొన్నారు.

# మండల ఎఐబిఎస్ఎస్ కమిటీ సమావేశం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఈ నెల 13,14,15వ తేదీలలో జరిగే గిరిజనుల ఆరాధ్యదైవం సత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వైభవంగా జరగనుండగా శనివారం మండల ఏఐబిఎస్ ఎస్ కమిటీ సమావేశం నిర్వహించారు. సేవాలాల్ జయంతిని పురస్క రించుకొని బంజా రా వేసాధనలో పాల్గొని నున్నారు. గుత్తి సేవాఘడ్ లో జరిగే ఈ పండుగకు ఆంధ్రా, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రల నుండి వెల సంఖ్యలో బంజారాలు వచ్చి మొక్కులు తీర్చు కుంటారని మండల అధ్యక్షులు రామణ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి కమిటీ సభ్యులు ప్రతి తాండలనుండి జనాలను ప్రోత్సహిం చవలసిందిగా కోరారు. సమావేశంలో మండల అధ్యక్షులు రమణ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు లాల్కా రమేష్ నాయక్, మహిళ అధ్య క్షురాలు రత్నబాయి, టీచర్ బాబునాయక్, టీచర్ సుధాకర్ నాయక్, సీఈసి సభ్యులు అంబులెన్స్ భాస్కర్ నాయక్ ,వేణు నాయక్ లు పాల్గొన్నారు.

# పల్లెకి పోదాం కార్యక్రమం చేపట్టిన బిజెపి నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీపార్టీ నాయకులు శనివారం పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని చేపట్టా రు. మండల పరిధిలోని తిప్పయ్య గారిపల్లి, రెడ్డిపల్లి గ్రామాలలో పర్యటించి గ్రామాల్లోని ప్రజలకు శ్రీ సత్యసాయి జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.దస్తగిరి భాష ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంటింటికి తిరిగి క్యాలెండర్లు, కరపత్రా లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్. వెంకటరంగ, సి.నరసింహులు, పాల్గొన్నారు.

# స్వచ్ఛందముగా రక్తదానం..

కదిరి, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత మాసో త్సవాల సందర్భంగా శనివారం కదిరి డిపో నుండి 20 మంది ఉద్యోగు లు స్వచ్ఛం దంగా రక్తదానం చేశారు. పుట్టపర్తి నందు జరిగిన రక్తదాన శిబిరం ను జిల్లా ప్రజా రవాణా అధికారి మధు సూదన్ ప్రారంభించారు. సత్య సా యి జిల్లాలోని అన్ని డిపోల నుండి 100 మందికి పైగా ఆర్టీసీ ఉద్యోగులు ఔట్సో ర్సింగ్ ఉద్యోగులు, స్టాల్ కాంట్రాక్టర్లు ఈ బృహత్తర కార్యక్ర మంలో పాల్గొన్నారని జిల్లా రవాణా అధికారి తెలిపారు. అత్యధికం గా కదిరి డిపో నుండి ఉద్యోగుల స్వచ్ఛందంగా రావడం పట్ల డిపో మేనేజర్ మైను ద్దీన్ ఉద్యోగుల అంకిత భావానికి సేవా గుణానికి ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం ఇచ్చిన వారిలో కండక్టర్లు గాలి రమేష్, అక్బర్ బాషా, శ్రీనివా సులు, సంజీవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, డ్రైవర్ చంద్రశేఖర్ రెడ్డి, గంగాధరప్ప, మెకానిక్ నారాయణ రెడ్డి, రామ్మోహన్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వీరందరికీ జిల్లా ప్రజా రవాణా అధికారి మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.



# వైకాపా కార్యాలయాన్ని ప్రారంభించిన సమన్వయకర్త ఈరలక్కప్ప

**మడకశిర మేజర్ న్యూస్ :** పాలక వైకాపా నూతనంగా పార్టీ కార్యాలయాన్ని శనివారం ఆ పార్టీనియోజకవర్గ సమన్వ య కర్త ఈరలక్కప్ప పార్టీ సీనియర్ నాయకులతో కూడి ప్రారంభించారు. వైకాపాసర్కారు పాలన పగ్గాలు చేపట్టినటువంటి నియోజకవర్గ కేంద్రమైన మడకశిరలో పార్టీ కార్యాలయాన్ని వివిధ కారణాలతో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేయలేక పోయారు.పార్టీ కార్యలయం లేకపోవడంతో పార్టీ శ్రేణులు పార్టీ కార్యక్రమాలు చేపట్టాలన్న పత్రిక సమావేశంలో నిర్వహించా లన్న రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం లోనో,నేతల నివాసాల గృహంలోనో ఇప్పటివరకు నిర్వర్తిస్తూ వస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గం లో పార్టీ కార్యం లేకపోవడానికి ప్రధానంగా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత శాసనసభ్యుడు డాక్టర్ తిప్పేస్వామికి ఆ పార్టీ సీనియర్ నేతలకు ఆది నుండి పొసగకపోవడమే పార్టీ కార్యాలయం ఏర్పాటు విషయంలో నేతలు ఎవరు ముందుకు రాకపోవడానికి కారణమన్నది జగమెరిగిన సత్యం.ఇలా ఉండగా ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పేస్వామి పై ఆ పార్టీ అధిష్టానంకు వ్యతిరేకంగా నివేదికలు చేరడం ,సర్వేలో సైతం వ్యతిరేక పవనాలు వీచడంతో పార్టీ భవిషత్ ను దృష్టిలో ఉంచుకొని నియోజక వర్గ సమన్వయ కర్తగా సామాన్య పార్టీ కార్యకర్త, ఉపాది హామి వినసరి కూలిగా జీవనం సాగిస్తు వస్తున్న ఈరలక్కప్పకు అనుహ్యంగా కట్టబెడుతూ పరోక్షంగా పాలక పార్టీ అభ్యర్థి ఇతనే అంటూ బలమైన సంకేతాలు ఇవ్వడం సాక్షాత్తు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



నియోజకవర్గం పర్యటన లులో వెంటబెట్టుకొని మరి వెళుతూఎన్నికల ప్రచారం చేపట్టడం ఇతనే అభ్యర్థి అన్న అనుమానాలకు తెర దించినట్లు అయింది.అప్పటినుండి వీరలక్కప్పనువెంటబెట్టుకుని స్థానిక అసమ్మతి నేతలంతా ఒకతాటిపై కి వచ్చి ప్రచార హెూరెత్తిస్తు మరోపక్క శనివారం కేంద్రంలో పార్టీ కార్యాలన్నీ అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా తొలుత పార్టీ నూతన కార్యాలయాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వహస్తాలతో సమన్వయకర్త ఈరలక్కప్ప ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చెర్ పర్సన్ డాక్టర్ నళిని రంగే గౌడ్ , మాజీ మంత్రివర్యులు నర్సెగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిజిబిశివకుమార్,టౌన్ కన్వీనర్ పుట్టకామప్ప పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కందికుంట యశోదాదేవి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ పాలపాటి దిన్నే ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రత్యేక పూజల్లో కదిరి టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి యశోదాదేవి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం దుశాలువతో సన్మానించారు. మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ మాబుసాబ్, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ అంజినప్ప, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఆశ్వర్థ నాయుడు, కిరణ్ నాయుడు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల పాఠశాలలో దరఖాస్తులు ఆహ్వానం

రొళ్ల, మేజర్ న్యూస్: మహాత్మా జ్యోతిబా పూలే గుండుమల బీ సీ బాలురు, గుడిబండ బీ సీ బాలికల గురుకుల పాఠశాలలో 2024-25 వ సంవత్సరానికి గాను 5వ తరగతిలో చేరెందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గుడిబండ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ హెబ్సిబా శనివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. దరఖాస్తును మార్చి 1 నుండి 31 వరకు ఆన్లైన్ లో చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు పాఠశాల వద్ద నోటీసు బోర్డులో అతికించిన నోటిఫికేషన్లో ఉన్న వివరాలు తెలుసుకోవాలన్నారు.

## ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- సాంఘిక సంక్షేమ అధికారి సికిందర్ బాషా**

అగళి మేజర్ న్యూస్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని బీసీ హాస్టల్ సంక్షేమ శాఖ అధికారి సికిందర్ బాషా తెలిపారు. ఆగళి బిసి బాలుర వసతి గృహంలో శనివారం సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పూలమాలలతో సరస్వతి ఫొటో ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వార్డెన్ సికిందర్ భాష మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి విద్యార్థి శ్రద్ధతో ఇష్టపూర్వకంగా చదివి పరీక్షలు బాగా రాయాలన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గత సంవత్సరం లాగ పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాల న్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సికిందర్ భాష, సిబ్బంది రఘు,శివన్న లక్ష్మీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం మహాభాగ్యం

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి వెంకటనారాయణ భట్టి.
- ఆలయ శిల్పకళా నైపుణ్యం వర్ణనాతీతం
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి అసానుద్దీన్ అమానుల్లా.





లేపాక్షి మేజర్ న్యూస్: శిల్పకళానిధి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం మహాభాగ్యమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి వెంకట నారాయణ భట్టి పేర్కొన్నారు. అదేవిధంగా లేపాక్షి ఆలయ శిల్పకళా నైపుణ్యం వర్ణనాతీతమని సుప్రీం కోర్టు న్యాయమూర్తి అసనుద్దీన్ అమానుల్లా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పురాతన ఆలయం, శిల్పకళలకు నిలయం, రామాయణ చరిత్రకు అనువాలుగా మిగిలిన శ్రీ దుర్గా పాపనాశశ్వర వీరభద్ర ఆలయన్ని శనివారం సాయంకాలం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సందర్శించడం జరిగింది. వారికి పర్యాటక గెస్ట్ హౌస్ లో ఎస్పీ మాధవరెడ్డి తో పాటు పోలీసులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసిం హమూర్తి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ కుమార్, రఘులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయం శ్రద్ధగా ఆలకించారు. సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి వెంకట నారాయణ భట్టి ఆలయంలో చరిత్రను తెలుసు కుంటూ పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శాసనాలను, చవితి వినాయకుడు, అసంపూర్తి కళ్యాణమండపం, నాట్యమంటపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు చరిత్ర ,వేలాడే స్తంభం గర్భగుడిలోని ఉత్తమ జాతి పురుషుడు, పద్మిని జాతి స్త్రీ విగ్రహాల చరిత్ర ను తెలుసుకున్నారు .అనంతరం దుర్గాదేవి వీరభద్ర స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆలయ మర్యాదలతో అభివృద్ధి కమిటీ చైర్మన్ రమానందన్ , ఆలయ కార్యనిర్ణాధికారి నరసింహ మూర్తి సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు మెమెంటోలను అందజేసి సత్కరిం చారు. వీరితోపాటు హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి దుర్గా ప్రసాద్ రావు, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్,ఎస్పీ మాధవరెడ్డి, అదనపు జిల్లా జడ్జ్ శైలజ, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి ,అడ్వకేట్లు రాజశేఖర్, ప్రసాద్ రెడ్డి ,సదాశివరెడ్డి ,పని భూషణ్, డి.ఎస్.పి కన్జక్షన్, తాసిల్దార్ బాల నరసింహులు ,సిఐ ఈరన్న, ఎస్సై గోపి ఉన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# వైసిపి ప్రభుత్వ అరాచకాలపై యువనేత లోకేష్ శంఖారావం

**- ప్రజలకు భరోసా కల్పించడానికి శంఖారావంకు శ్రీకారం**

**- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**



కదిరి, మేజర్ న్యూస్ : సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతి రేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం ను పూరించినట్లు కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తెలి పారు. ఈ మేరకు శని వారం వెంకటప్రసాద్ పత్రికా ప్రకటన విడు దల చేశారు. యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ పర్య టించని నియోజక వర్గాల్లో శంఖారావంతో పర్యటించి, వైసిపి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నా రని తెలిపారు. నిరు ద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుం డగా, ధరల పెరుగుద లతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' కీలక ప్రచారానికి శ్రీకా రం చుట్టారన్నారు. ఇందులో భాగంగా రానున్న 40 నుంచి 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటిం చనున్నారనీ, ఒక్కరో జులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్ర మం జరుగుతుం దన్నారు. శంఖారావం ద్వారా ఆయా ప్రాంతా ల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారు. శంఖారావం ద్వారా బాబు హామీ.. భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటిం చిన సూపర్ సిక్స్ పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారని తెలిపారు. ఇప్పటికే యువగళం పాద యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ గ్రామా ల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ పర్యటించారని, జగన్ ప్రభుత్వ అనా లోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారు. వైఎస్సార్సీపీ నేతల అవినీతి, అన్యా యానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాద యాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చా రు. యువగళం పాద యాత్రను ఉత్తరాం ధ్రలో కొనసాగిం చాలనుకున్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టో అడ్డంకులు ఎదురయ్యాయి. శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకే ష్ వైపు మరింత చేరు వయ్యేలా చేస్తుందని పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో కార్యకర్తలు నేరుగా నారా లోకేష్తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం కల్పించారని తెలిపారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక నాపై దుష్ప్రచారాలు

**- దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : రాజకీయంగా తనను ఎదురుకోలేక కొందరు దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తాను లోకేష్ బాబులు కలిశానని టిడిపిలో చేరుతానని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు వైసీపీలోనే కొనసాగుతారని స్పష్టం చేశారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో మా కుటుంబానికి అనుబంధం ఉందన్నారు. లోకేష్ ను తాను రాజకీయ నాయకుడిగా గుర్తించలేదన్నారు. మాజీ మావోయిస్టు లోచర్ల పెద్దారెడ్డి విగ్రహం మాయం కావడానికి తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. లోచర్ల విజయభాస్కర్ రెడ్డికి ఎలాంటి నామినేట్ పోస్టు ఇవ్వలేదని అక్కసుతో నాపై నింద వేస్తున్నారన్నారు. అసలు మాజీ మావోయిస్టుల కాలనీ ఏర్పాటు చేసింది తానేనని, పెద్దారెడ్డి విగ్రహం నెలకొల్పడంలో తాను ఉన్నానన్నారు. విజయ్ భాస్కర్ రెడ్డి కి మావోయిస్టుల మధ్య విభేదాలు ఉన్నాయన్నారు. అయినా విగ్రహాలు ఎత్తుకెళ్లే సంస్కృతి తనది కాదన్నారు. నాపై అసమ్మతి కొందరికి ఉండవచ్చని, ఎవరైనా టికెట్ ఆశించడంలో తప్పు లేదని, ఎవరేమి చేసిన ఈసారి కూడా ముఖ్యమంత్రి జగనేనని, ఇక్కడ ఎమ్మెల్యే తానేనని దీన వ్యక్తం చేశారు. ఈనెల 14 నుంచి నల్లమాడ మండలం చారుపల్లి నుంచి ఎన్నికల ప్రచారం చేపడతామని, ఆరు మండలాల్లో ఆరు టీములు ప్రచారం చేస్తారన్నారు. ఈనెల 18న ఉమ్మడి జిల్లాల సిద్ధం మహాసభను రాప్తాడులో నిర్వహిస్తున్నమన్నారు. ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, మాజీ కౌసర్ నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ముగిసిన ఇన్స్ఫేర్

# జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

**- రాష్ట్రస్థాయి ప్రదర్శన ఎంపికైన ఏడు ప్రాజెక్టులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 11 వ జిల్లా ఇన్స్ స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలు శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఉప విద్యా శాఖాధికారి శ్రీదేవి హాజరై ప్రదర్శనలు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో మొత్తం 106 ప్రాజెక్టులకు గాను 91 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ఇందులో ఏడు ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు. ఈ ప్రదర్శనలకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్‌కు చెందిన పి. స్వరాజ్య రాష్ట్ర పరిశీలకులుగా హాజరుకాగా,న్యాయనిర్ణేతలు గా స్థానిక ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు జివిఎల్ ప్రసాద్, రఘుర్ములు, శ్రీదేవి, శ్రీ రామకృష్ణ పాల్గొని అన్ని ప్రాజెక్టులను నిశితంగా పరిశీలించి ఉత్తమమైన వాటిని ఎంపికచేశారు. ఎంపికైన విద్యార్థులను, గైడ్ టీచర్స్ ను ప్రధానోపాధ్యాయులను నూతనంగా జిల్లా విద్యా సాఖాధి కారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బి. వరలక్ష్మి అభినందించారు.



# డిఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో వ్యాయామ ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వీ .రాంభూపాల్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ 2024 డిఎస్సీ కేవలం 6,100 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతి తక్కువ పోస్టులు ప్రకటించారని విమర్శించారు. వ్యాయమ ఉపాధ్యాయు లకు స్థానం కల్పించలేదని,వారీ విషయాన్ని పలు ధఫాలుగా ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో డిఎస్సీ ద్వారా పిఇటి పోస్టులు భర్తీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ డిమాండ్ చేశారు.వ్యాయమ ఉపాధ్యాయ నిరుద్యోగులు రాష్ట్రంలో 80వేల మంది ఉన్నారు. " ఆడుదాం ఆంధ్రా"పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ఆటల పోటీలు నిర్వహించిందన్నారు.. ఈ నిరుద్యోగులందరికీ డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించినట్లయితే స్కూళ్లలో విద్యార్థులెంతమందో క్రీడాకారు లుగా తయారయ్యే అవకాశముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం కూడా జయప్రదమవుతుందన్నారు. పిఇటి పోస్టులు భర్తీ చేయకపోతే " ఆడుదాం ఆంధ్రా"కేవలం ఆర్భాటంగానే మిగిలిపోతుం దన్నారు. డిఎస్సీలో వ్యాయమ ఉపాధ్యాయుల పోస్టులు ప్రకటించి, భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అనంతలో సుప్రీం కోర్టు జడ్జి పర్యటన దృశ్యాలు












































# పదో తరగతి ప్రజ్ఞ వికాసం నమూనా పరీక్ష విజయవంతం

## - ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పదో తరగతి చదివే విద్యార్థుల్లో పబ్లిక్ పరీక్షలు అంటే వారిలో ఉండే భయాన్ని పోగొట్టేందుకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నమూనా ప్రజ్ఞా వికాసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రామప్ప చౌదరి, నాయకులు రాజశేఖర్, రఘు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ్ అన్నారు. శనివారం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞా వికాసం పరీక్ష విజయవంతం కావడంతో వారు విలేకరులతో మాట్లాడారు. స్థానిక శ్రీకరిబసవ రాజేంద్ర స్వాముల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజ్ఞా వికాసం పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రముఖ విద్యావేత్త కె. యస్ లక్ష్మణరావు తయారుచేసిన నమూనా ప్రజ్ఞా వికాస పరీక్షకు పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో మొదటి మూడు బహుమతులు, జిల్లాస్థాయిలో టాప్ 10 ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పరీక్షలో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు బీరం విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందిస్తామని, విద్యాసంస్థ అధినేత సుబ్బారెడ్డి తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రవేట్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రజ్ఞా వికాసం పరీక్షకు హాజరైనందుకు వారికి యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రామప్ప చౌదరి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సంజీవ, నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మారుతి, మండల అధ్యక్ష కార్యదర్శులు హిరణ్య, నందు, నాయకులు గురుమూర్తి, మనోజ్, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఎంపీపీ సి. పెద్దన్న అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం వైద్యం గృహ నిర్మాణాలపై తాగునీటి సమస్య పారిశుధ్యం పై జాతీయ ఉపాధి హామీ పథకంపై వివిధ సమస్యలపై చర్చించి వాటి సమస్యలు పరిష్కరించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఆయా శాఖకు సంబంధించిన అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

### అగ్రోఫోరెస్ట్రీ తోటల రైతులకు ప్రకృతి వ్యవసాయంపై,

# పురుగులు, తెగుళ్ల పైన శిక్షణ సదస్సు

### మామిడి, నేరేడు, జామ, ఉసిరి పంటలలో ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు : హార్టికల్చర్ ఎక్స్పర్ట్ హుమయన్



**శెట్టూరు/కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :** శనివారం కళ్యాణదుర్గంలోని స్థానిక ఆర్డిటి ఎకాలజీ ఆఫీస్ నందు మామిడి తోటల రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ఏఎఫ్ ఎకాలజీ మరియు సేట్రీస్ వారి ఆధ్వర్యంలో ఐదు మండలాలలో ఉన్న మామిడి రైతులకు హూ మాయన్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులు ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన అతి ముఖ్యమైన 9 రాజీ లేని సూత్రాలు అందులో ముఖ్యంగా నేలను 365 రోజులు కప్పి ఉంచాలని మామిడి పంటను ఐదు అంచల నమూనాలో నాటాలని ప్రకృతి వ్యవసాయ లో రాజీలేని సూత్రాలను ప్రతి రైతు తప్పనిసరిగా పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. అందులో మామిడి పంటను 5 అంతస్తుల నమూనాతో నాటాలని తేలికపాటి పనిముట్లతో వీలైనంత తక్కువగా దున్నాలని ఐదు అంచేలా పంటల నమూనా వేసే ముందు తేలికపాటి వ్యవసాయం చేయాలని అన్నారు. మన ప్రాంతానికి అనువైన దేశి నాటు మొక్కలు( వెనీర్) అంటూ కల మొక్కలు నాటుకోవాలని జీవ ఉత్ప్రే రకాలు అయిన బీజామృతం జీవామృతం వాటిని ప్రతి రైతు ఉపయోగించాలని ముఖ్యంగా తొమ్మిది 18 రకాల పలు అంతర పంటలను వేసుకోవాలని సూచించారు. పాడిపశువులను పెంపకం నాటు కోళ్లు పెంపకం మరియు మేకలు గొర్రెలు పెంపకం చేపట్టాలని సమగ్ర సస్యరక్షణ పద్ధతులను ప్రతి రైతు పాటించి రాజీలేని సూత్రాలుగా పురుగుమందులు లేని ప్రకృతి వ్యవసాయం చేస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎఫ్ ఎకాలజీ కోఆర్డినేటర్ రుద్రయ్య, వీరభద్రారెడ్డి, భాస్కర్ బాబు, సే ట్రీస్ హేమేంద్ర, ఐదు మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మరో సారి ముఖ్యమంత్రిగా

# జగన్‌ను గెలిపించుకుందాం

## మెట్టు విశ్వనాథరెడ్డి



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్ మండల పరిధిలోని కాదలురు గ్రామ పంచాయితీ పరిధిలోని కొత్త, పాత హాడిగిలి, బాదనహాల్, దొడగట్ట గ్రామ పంచాయితీ నందు మెట్టు విశ్వనాథరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడుగుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్లు హనుమంతరెడ్డి, పెద్దా అంజినేయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది అని ఎక్కడికి వెళ్ళిన కూడా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని, నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అలాంటి నాయకున్ని మళ్ళీ మనం ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే మనమందరం సంతోషంగా పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద వానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందడం జరుగింది అని కాబట్టి ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వైయస్సార్ పార్టీ అఖండ మెజార్టీ తో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటి ఇంటిలో మెట్టు విశ్వనాథ రెడ్డికి ప్రజల నుండి ఆపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం వన్నూరస్వామి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి మురడి శ్రీ ఆంజినేయస్వామి దేవస్థానం ధర్మకర్త పద్మనాభ రెడ్డి, జిల్లా వైసిపి ఎగ్జిక్యూటివ్ సభ్యులు బసవరాజు, గ్రామ సర్పంచ్లు సుదర్శన రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, శివరామ రెడ్డి, పరమేష్, రుద్రేష్, నాగలాపురం హనుమంత రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఎర్రిస్వామి, గోవింద, సుజి మహేష్, మండల వైసిపి నాయకులు రహంతుల్ల, గొల్ల సురేష్, తొండే వెంకటేశ్, ఈశ్వర రెడ్డి, కున్నూరు మహేష్, చిత్రయ్య, సింగాడి మంజు, గంగిరెడ్డి, ఓంకార్, ఆనంద, కుమారస్వామి, చిక్కర పల్లి చిత్రయ్య, పూజారి జయరామ్, మారేప్ప, మారేన్న, చిన్న అంజినేయ, ప్రకాశ్ రెడ్డి, భీమరెడ్డి, గుడ్డం రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ స్టోర్ బట్టల షాపు సీజ్‌ను ఖండించండి : సిపిఎం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశం సందర్భంగా స్థానిక గుంతకల్లు పట్టణంలోని క్రింద పెట్రోల్ బంక్ ప్రక్కన ఉన్న ఇండియన్ స్టోర్ బట్టల షాపును శనివారం ఉదయం మున్సిపల్ అధికారులు సీజ్ చేయడం జరిగింది. దీనిని సిపిఎం పార్టీగా ఖండిస్తున్నామని, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇండియన్ స్టోర్ బట్టల షాప్ ను 6నెలల క్రితం ప్రారంభించారు. ముందే పర్మిషన్ కూడా అప్లై చేశారు మరియు లక్షల రూపాయల పెట్టి షెడ్ నిర్మించుకొని ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి క్వాలిటీ బట్టలను అందుబాటులో ఉంచారు. మరి అయితే మున్సిపల్ అధికారులు హడావుడిగా ఆరు నెలలుగా కనబడలేని పర్మిషన్ శనివారం ఉదయం తగిన అనుమతులు లేవని సీజ్ చేయడం జరిగిందన్నారు. పట్టణంలో కూడా కొన్ని షాపులకు పర్మిషన్ లేకుండానే నడుపుతున్నారు, మరి వాటి మీద లేని చర్యలు ఇండియన్ స్టోర్ షాప్ చేయడం సిగ్గుచేటన్నారు. పట్టణంలోని బట్టల షాపుల యాజమాన్యం వారు కూడా కొంతమంది పోగై మీరు బట్టలు తక్కువ ధరకి ఇవ్వడం వలన మాకు వ్యాపారాలు జరగడం లేదని అదే కాక మీరు ఎక్కడో తమిళనాడు నుంచి వచ్చి ఇక్కడ వ్యాపారం చేయకూడదని రెండు మూడు రోజుల కిందట వారించడం కోవడం కూడా జరిగిందిని ప్రజలు కూడా మాట్లాడుకోవడం ప్రచారం జరుగుతోందని గుసగుసలు మరి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా అధికారులు చూడాలని కోరుతూ సీజ్ చేసిన ఇండియన్ స్టోర్ షాపును తక్షణమే ఓపెన్ చేయాలని సిపిఎం పార్టీగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మారుతి ప్రసాద్, జగ్గలి రమేష్, కసాపురం రమేష్, సాకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## తెనగల్లులో గ్యాస్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తెనగల్లు గ్రామంలో ప్రజలకు గ్యాస్ సేఫ్టీ పై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సహస్ర గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకురాలు మంజుల రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటిలేటర్ ఉన్నగదిలో గ్యాస్ స్టవ్, సిలిండర్ ఉంచుకోవాలని, అదే గదిలో కట్టెలపొయ్యి లేకుండా చూసుకోవాలని డెలివరీ బాయ్ నుండి సిలిండర్ తీసుకున్నప్పుడు లీకేజీ చెక్ చేసుకోవాలని, ప్రతి గ్యాస్ వినియోగదారుడు ఐదు సంవత్సరాలకు ఒకసారి గ్యాస్ పైప్ మార్చుకోవాలని, కొత్త కనెక్షన్ సమయంలో స్టవ్, రెగ్యులేటర్ గ్యాస్ ఆఫీస్ మెకానిక్ తో చెక్ చేయించుకోవాలన్నారు. రాత్రి సమయంలో ప్రతిరోజు రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని, గదిలో గ్యాస్ స్మెల్ ను గమనించాలని, గ్యాస్ లీక్ అయినచో ఎలాంటి కరెంట్ స్విచ్లు వేయకుండా తలుపులను కిటికీలను తెరిచి గ్యాస్ సిబ్బందికి ఫోన్ చేయాలన్నారు. గ్యాస్ ను ఇతర సిలిండర్లకు నింపడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించడం చేయరాదన్నారు. వ్యాపార సముదాయాల్లో కచ్చితంగా 19కేజీల సిలిండర్లను మాత్రమే వాడాలి. ఇంటికి ఉపయోగించే సిలిండర్లను ఉపయోస్తే చట్టపరమైన చర్యలను శిక్షకారులన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## - మంత్రి ఉషా శ్రీ చరణ్

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి ఉషా శ్రీ చరణ్ పిలుపునిచ్చారు. శనివారం లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మంటపంలో వాలంటీర్లు, యాని మేటర్లు, స్టార్ డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో అవినీతి పాలన సాగిందని జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. అధికార దాహంతో బిజెపి జనసేనతో జత కట్టిన టిడిపి అధికారంలోకి వస్తే పథకాలు ఆగిపోతాయని తెలిపారు. రెండు నెలలు సమిష్టిగా కృషి చేసి పార్టీ ను అధికారంలోకి తెవాలని సూచించారు. డీ.సీ ఈశ్వరయ్య, వెంకట రత్నం ఇళ్ళకు మంత్రి వెళ్ళి తేనేటీ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి శాంతమ్మ, సర్పంచ్ గంగాదేవి, నరసింహమూర్తి, జగదీశ్ రెడ్డి, ఎల్లా రెడ్డి, వైసిపి నాయకులు నారాయణ రెడ్డి, వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, ఎంపీపీ గంగమ్మ, రమాకాంత్ రెడ్డి, అంజి నాయక్, నాగభూషణం రెడ్డి, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కేంద్రం మద్దతు ప్రకటించడం హర్షనీయం

## – ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ కు సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం మద్దతు తెలపడం హర్షనీయమని ఎం ఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఉపాధ్యా య భవన్ లో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బండారు శంకర్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ఈనెల 6,7,8 తేదీల్లో సుప్రీంకోర్టులో రాజ్యాంగ ధర్మాసనం చేపట్టిన విచారణలో కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ వెంకట రమణి ని, భారత సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాని పంపి వర్గీకరణకు అనుకూలంగా ధర్మాసనం ముందు అభిప్రాయం తెలిపారు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పంజాబ్ , హర్యానా రాష్ట్రాల తరపున న్యాయవాదులు హాజరై వర్గీకరణకు అనుకూలంగా వాదించారన్నారు. ఎమ్మార్పీఎస్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ లాయర్, భారత మాజీ అటార్నీ కె. కె. వేణుగోపాల్ తన ఇంటి నుండే వర్చువల్ గా వర్గీకరణ ఆవశ్యకతను గుర్తించి ధర్మాసనం ముం దు వివరించారని తెలిపారు. సుప్రీం కోర్టు సీనియర్ లాయర్లు వివిధ రాష్ట్రాల తరపున కపిల్ సిబల్ , సల్మాన్ ఖుర్షీద్ , సిద్ధార్థ లూథ్రా హాజరై వర్గీకరణకు అనుకూలంగా వాదించారని తెలిపారు. అంతిమం గా లోతుగా అధ్యయనం చేసిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసిందని, త్వరలోనే అంతిమ తీర్పు వస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఆ తీర్పును వర్గీకరణకు అనుకూలంగా ఉంటుందని మాదిగ ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఇందుకు సహకరించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, భారత హోం మంత్రి అమిత్ షా, భారత పర్యాటక శాఖామంత్రి జి.కిషన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గారి గంగాధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి హనుమంత రావు, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు సాకే నరసింహులు, నగర అధ్యక్షులు మీసాల నాగ భూషణ్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ రాయుడు, నగర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, జిల్లా నాయకులు ఆర్. శ్రీనివాసులు, ప్రసాద్, హరికృష్ణ,అనిల్ కుమార్, పి.గంగాధర్, సుబ్బన్న పాల్గొన్నారు.

# కిడ్నాపు గురైన వ్యక్తి పోలీసు స్టేషన్లో ప్రత్యక్షం

**– భూమిని తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించమని కొందరు వైసీపీ రెడ్లు ఒత్తిడి చేశారు**

**– వారి ఒత్తిళ్లకు తలొగ్గలేదు – విలేఖరుల ఎదుట బాదితుడి వెల్లడి**

**– కిడ్నాప్ వ్యవహారంపై విచారిస్తున్నాం– సీఐ**



ధర్మవరం, మేజర్ న్యూస్ : బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామానికి చెందిన అక్కిం లక్ష్మయ్య పెద్దకుమారుడు పెద్దప్పయ్య కిడ్నాప్ విషయం శుక్రవారం ధర్మవరంలో కలకలం రేపిన సంగతి తెలిసిందే. అయితే శనివారం పెద్దప్పయ్య స్థానిక వన్ టౌన్ పోలీసు స్టేషన్లో ప్రత్యక్షమయ్యాడు. పోలీసు స్టేషన్లో ఉన్న పెద్దప్పయ్యను కిడ్నాప్ విషయం పై మీడియా ఆరాతీశారు. దీంతో పెద్దప్పయయ్య విలేఖరులతో మాట్లాడుతూ... తనను కొందరు వైసీపీ రెడ్లు రూ.1లక్ష ఇస్తాం నీ భూమిని తమపేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని ఒత్తిడి చేసింది వాస్తవమేనన్నారు. మీ తండ్రి లక్ష్మయ్య బతికున్నప్పుడు తమకు అమ్మాడని కావున ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. నా తండ్రికి అమ్మిఉంటే తన తండ్రితో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వారితో చెప్పానే కానీ వారి ఒత్తిళ్లకు తలొగ్గలేదని విలేఖరుల ఎదుట పెద్దప్పయ్య వాపోయారు. అంతేకాకుండా తన తమ్ముడి పిల్లలు ఉన్నారని ఆ భూమిని వారికి అవసరమని పెద్దప్పయ్య తెలిపారు. తనను కిడ్నాప్ చేసిన వారిపై పోలీసులకు పిర్యాదు చేశానన్నారు. ఇది ఇలా ఉండగా కిడ్నాప్ విషయం పత్రికలలో రావడంతో పెద్దప్పయ్య గంటాపురంగ్రామంలో ఉన్నట్టు సమాచారం రావడంతో స్టేషన్కు పిలుచుకుని వచ్చామని, అయితే కిడ్నాప్ చేశారా లేదా అన్న విషయంపై విచారిసున్నామని వన్టైన్ సీఐ సుబ్రమణ్యం తెలిపారు.

# పల్లెకి పోదాం కార్యక్రమం



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలం లోని జవ కల కొత్తపల్లి, ఇద్దే వాండ్లపల్లి లో శని వారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని బిజెపి నాయకులు సేవా భారతి నాయకులు ప్రారంభించారు. ప ఈ సందర్భంగా నాయ కులు ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం ఇస్తు న్న పథకాల పట్ల ప్రజ లకు అవగాహన కల్పిం చడం జరిగింది. అదేవి ధంగా కేంద్రవిస్తున్న పథకాలను ప్రజలకు అందుతున్నాయా? అని అడిగి తెలుసుకో వడం జరిగింది. చాలా మంది ప్రధాని మోడీ ప్రభుత్వం ఇస్తున్న 6000 రూపాయలు, గ్యాస్, ఉచిత రేషన్ బియ్యం పట్ల సంతో షంగా ఉన్నామని తెలి యజేశారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ బతుకమ్మ ఘాట్స్ సరిగా ఇవ్వడం లేదని వాటిని సంబంధిత అధికారులు లబ్ధిదా రులకు అందజేయా లని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం సంబం ధించిన కరపత్రాలు పోస్టర్లు ఆవిష్కరిం చడం జరిగింది. కార్య క్రమంలో మండల అధ్యక్షుడు ఐ. సురేం దర్ రెడ్డి, చింత శరత్ కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఈ శ్రీనివాసులు, అధ్య క్షులు యువ మోర్చ అధ్యక్షుడు శోభన్ బాబు,మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్యను ప్రశ్నించే యోగ్యత మీకు లేదు..

**– ఆయన మాటిచ్చాడు అంటే చేసి చూపిస్తాడు**

**– వైకాపా పాలనలో చేసిన అభివృద్ధిని చూపించండి**



లేపాక్షి మేజర్ న్యూస్ : హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను ప్రశ్నించే యోగ్యత మీకు లేదని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప, నాయకులు ధ్వజమెత్తారు. తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన లేపాక్షిలో ఆర్జెహెచ్ కళ్యాణ మండపంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ గత పది సంవత్స రాలుగా నందమూరి బాలకృష్ణ ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారు అన్నారు. మీరు ఈ ఐదు సంవత్సరాల వ్యవధిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటో తెలపండని ప్రశ్నించారు. బాలకృష్ణ సినిమాల్లో నటిస్తున్న తన దృష్టి హిందూపురం అభివృద్ధి పైనే ఉంటుందన్నారు. హిందూపు రం నియోజకవర్గంలో ఎంపీ విధులతో పాటు బాలకృష్ణ సొంత నిధులను వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింద న్నారు. అన్నా క్యాంటీన్ పేరుతో ప్రతిరోజు వందలాదిమంది నిరుపేదల ఆకలిని తీరుస్తున్నాడని, ప్రతినెల అందుకోసం ఏడు న్నర లక్ష రూపాయలు వెచ్చిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే నేతృత్వంలో హిందూపురంలో చిన్న పిల్లల ఆసుపత్రి, పశు వుల ఆసుపత్రి, జాతీయ రహదారిని ఏర్పాటు చేయడానికి విశేష కృషి చేశాడు అన్నారు. వైకాపా పాలనలో ఒక్క రహదారినైన ఈ నాలుగు న్నర సంవత్సరాలలో ఒక్కటైనా వేశారా అని సూటిగా ప్రశ్నించారు. ఎన్టీఆర్ ఆరోగ్య రతం పేరుతో రూ.50 లక్షలు వ్యయంతో అందరికీ ఆరోగ్యం నినాదంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలను అందించిన ఘనత బాలయ్యకే దక్కుతుంద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ క్యాంపుల ను పెడుతున్న ఎన్టీఆర్ ఆరోగ్య రతం కార్యక్ర మాన్ని మీరు వీక్షించలేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా పలు దేవాలయాల అభివృద్ధి కోసం దాదాపు కోటి రూపాయలు సొంత నిధులను వెచ్చించారన్నారు. లేపాక్షి ఆలయ ఘనత ప్రపంచ నలుమూలన వ్యాపించే విధంగా చేసిన ఘనత బాలయ్య అన్నారు. ఆయన చేసిన అభివృద్ధికి నిదర్శనం లేపాక్షి లో ఏర్పాటు చేసిన జటాయు పక్షే అన్నారు. హిందూపురంలో నీటి సమస్యను తీర్చేందుకు రూ .194 కోట్లు వ్యయంతో హంద్రీనీవా నీటిని తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అదేవిధంగా వేసవి కాలంలో చెరువులకు అందరినీవా కాలవ ద్వారా నీటిని నింపిన ఘనత బాలయ్య దే అన్నారు.వైకాపా పాలనలో రహదారులు వేయక పోగా ఆ రహదారుల్లో ఏర్పడ్డ గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితి నెలకొంది అన్నారు. వైకాపా పాలనలో అభివృద్ధి పనులు చేపట్టిన జాడే లేదన్నారు. ఇప్పుడున్న వైసిపి నాయకు లు మట్టిని, ఇసుకను దోచుకుంటున్నార న్నారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్న మండలం లో చేసిన అభివృద్ధి పనులను మేము చూపిస్తున్నాం, మీరు చేసిన అభివృద్ధి పనులేంటో తెలపండని సవాల్ చేశారు. అభి వృద్ధి పనులపై బహిరంగ చర్చకు రావాలని తెలిపారు. ప్రజలు ఏఏ ప్రభుత్వ పాలనలో ఏ ఏ పనులు నిర్వహించారో గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు లేనిపోని ఆరోపణలు చేస్తే వినేందుకు ఎవరు సిద్ధంగా లేరన్నారు .అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు తాము సిద్ధమేనని మీరు కూడా సిద్ధంగా ఉన్నారా అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రామాంజనమ్మ, సిరివరం కిష్టప్ప ,నాగ లింగారెడ్డి, మారుతి ప్రసాద్,ఆనంద్ కుమార్,సర్పంచ్ సిద్ధార్థ, వెంకటాపురం అభి, బయన్నపల్లి రవి,చంద్రశేఖర్ గౌడ్,ఈడిగ రమేష్,అంగడి అంజి, బుల్లెట్ రవి, ఎన్.బికె మూర్తి, ఆవుల రెడ్డి, నరసింహమూర్తి పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీతో కందికుంట ఆత్మీయ సమావేశం



కదిరి, మేజర్ న్యూస్ :తలుపుల మండలం వేపమాని పేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఆవుల మనోహర్ రెడ్డితో శనివారం కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంక టప్రసాద్ ఆత్మీయత గా పలకరింపు సమా వేశం ఏర్పాటు చేశారు. కందికుంట వెంకట ప్రసాద్ మాజీ ఎంపీపీ ను తెలుగుదేశం పార్టీలోకి రావాలని ఆహ్వానం పలికారు. స్పందించిన మాజీ ఎంపీపీ రెండు మూడు రోజుల్లో అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, పూల విజయ రెడ్డి, పెన్నబడి వాండ్లపల్లి సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి, లక్క సముద్రం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, వేపమానిపేట సర్పంచ్ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, గంగిరెడ్డి, పూల గంగిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, గోవింద్ రెడ్డి ఇతర నాయకులు ఉన్నారు.

# కొత్తచెరువులో ప్రధాన కూడలిలో చోరీ..

కొత్తచెరువు, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు గ్రామంలో నాలుగు రోడ్ల కూడలి సమీపంలో గల ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూటర్ వేణు దుకాణాన్ని టార్గెట్ చేసుకున్న దొంగలు సీసీ కెమెరాలకు ప్లాస్టిక్ కవర్లు చుట్టి గడ్డపారులతో బీగాలు పగలగొట్టి సెటర్ ఎత్తి దుకాణంలోకి చోరబడి నగదు దోచుకెళ్లారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు రోజు ముదిరిగానే షాప్ కు తాళాలు వేసి న అన్నారు. అయితే గుర్తు తెలియని దొంగలు సెటర్ తాళాలు పగల గొట్టి దుకాణంలోకి చొరబడి క్యాష్ కౌంటర్ లో ఉన్న 30,000 వేల రూపాయాల నగదును ఏత్తుకు వెళ్ళారు అని భాదితుడు తేలిపాడు ఇ విషయంపై పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది అన్నారు. అయితే కూడలి సమీ పంలో కూతవేటు దూరంలోనే పోలీస్ స్టేషన్ ఉంది అయినా దొంగలు లెక్కచేయలేదు వారి యొక్క చేతివాటాన్ని ప్రదర్శించా రు. అయితే నిత్యం జన సంచా రంతో రద్దిగా ఉండే ప్రాంతం లోనే దొంగలు చోరికి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరారు.




# జిల్లా నూతన డీఈవోగా వరలక్ష్మి బాధ్యతల స్వీకరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా నూతన డీఈఓ గా వరలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె అన్నమ య్య జిల్లాలో డిప్యూటీ డిఈఓగా పనిచేస్తూ డీఈవోగా పదోన్నతి పొంది అనంతపురం జిల్లాకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన డిఇఓ వరలక్ష్మి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఎం గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ కార్గును పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. డీఈఓ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన ఆమెకు జిల్లా కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పుష్పగుచ్చాలను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

# 36 పశువులు మృతి కేసులో నిందితుల అరెస్ట్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : 06-02-2024 వ తేది రాత్రి సుమారు 11 గంటల సమయంలో 49 ఎద్దులు, ఆవులతో వెళ్తున్న కంటైనర్ లారీ వాహనం అనంతపురం జిల్లాలోని కాశేపల్లి టోల్ గేట్ సమీపంలో బోల్తాపడింది. ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్ నుండీ బయలుదేరి శ్రీసత్యసాయి జిల్లాలోని హిందూపురం ఆతర్వాత బెంగుళూరు, కేరళ ప్రాంతాలకు తరలిస్తూ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా కంటైనర్ వాహనం బోల్తా పడటంతో ఎద్దులు, ఆవులు కలిపి 36 చనిపోయాయి. వీటిలో అధికంగా ఎద్దులున్నాయి. పశువులతో పాటు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దేవవరం గ్రామానికి చెందిన పక్కుర్తి ఈశ్వర రావు (53), శ్రీకాకుళం జిల్లా జలమూరు మండలం పంగవానిపేటకు చెందిన పంగ శ్రీనివాస రావు(43) చనిపోయారు. సదరు కంటైనర్ లారీ డ్రైవర్ , అందులో ఉన్న ఇంకొక వ్యక్తి అక్కడికి జనం గుమిగూడటంతో పరారయ్యారు. మిగితా గాయపడిన ఎద్దులు, ఆవులను పెద్దవడగూరు సమీపంలోని గోశాలకు తరలించారు. చనిపోయిన ఎద్దులు, ఆవులను రెవెన్యూ అధికారుల సమక్షంలో వెటనరీ డాక్టర్లచే పోస్టుమార్టం నిర్వహించి గుత్తి అనంతపురం సమీపంలో ఖననం చేశారు.

**అరెస్టయిన నిందితుల వివరాలు:** 1) వాహిద్, వయస్సు 33 సం., కోట్ (280) గ్రామం, పత్వాల్ జిల్లా, హర్యానా రాష్ట్రం. ( కంటైనర్ డ్రైవర్ ) 2) మహమ్మద్ ఫిరోజ్ కురేషి, వయస్సు 40 సం., నరసన్నపేట, ముస్తఫా నగర్, చార్మినార్, హైదరాబాద్ తెలంగాణా రాష్ట్రం, (హనుమాన్ జంక్షన్ లో పశువులు కొన్నవాడు), 3) మహమ్మద్ అజీముద్దీన్, వయస్సు 37 సం, నీద్ నూరు గ్రామం, కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం, ( కంటైనర్ లారీ ఓనర్ ), 4) కురైషి టిప్పు, వయస్సు 32 సం., మోడల్ కాలనీ, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా, ( రెండవ నిందితుడి నుండీ పశువులను కొనుగోలు చేసి బెంగుళూరు, కేరళకు తరలించే వ్యక్తి ), 5) మోపూరి నాగేంద్ర, వయస్సు 24 సం., పురుషోత్తం రెడ్డి కాలనీ, పులివెందుల, కడప జిల్లా. ( రూట్ క్లియరెన్స్ / ఎస్కార్ట్ ), 6) నల్లప్ప, వయస్సు 46 సం.,లు, ఇల్లూరు గ్రామము, గార్లదిన్నె మండలం, అనంతపురము జిల్లా.( రూట్ క్లియరెన్స్ / ఎస్కార్ట్ ).

**నేపథ్యం:** ప్రస్తుతం అరెస్టయిన వీరంతా ముఠాగా ఏర్పడ్డారు. తక్కువ ధరలకు పశువులను కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోవాలని భావించారు. ఒరిస్సా సరిహద్దు ప్రాంతము నుండి ఆవులను, ఎద్దులను కొనుగోలు చేశారు. ఈ పశువులను శ్రీకాకుళం జిల్లా నరసన్న పేట దగ్గర బోలోరో వాహనాలలో 4 లేక 5 పశువులను ఎక్కించి ఏలూరు జిల్లా ఏపూరు హనుమాన్ జంక్షన్ కు



తరలించారు. ఇలా 49 పశువులు జమ అయ్యాక హిందూపురంకు చెందిన కురైషి టిప్పుతో ఫోన్లో కాంటాక్టు చేసి ధర మాట్లాడుకున్నారు. ఆ తర్వాత కంటైనర్ లారీలో ఎద్దులు, పశువులను ఎక్కించి వాటితో పాటు ఇద్దరు కూలీలను కూడా సదరు వాహనంలో తీసుకొచ్చారు. సదరు వాహనంలో డ్రైవర్ తో పాటు మహమ్మద్ ఫిరోజ్ కురేషి క్యాబిన్ లో నే వచ్చారు. ఏదైనా ప్రమాదం జరిగితే వాహనంలో కుక్కిన పశువులకు వాటితో పాటు ఉన్న ఇద్దరు కూలీలకు ప్రాణాపాయం అని తెలిసి కూడా హనుమాన్ జంక్షన్ నుండీ విజయవాడ, గుంటూరు, నరసరావు పేట, గిద్దలూరు, నంద్యాల, కర్నూలు, గుత్తి మీదుగా హిందూపురంకు తరలించి అక్కడ కురేషి టిప్పు ద్వారా బెంగుళూరు, కేరళకు పంపే ప్రయత్నంలో ఈనెల 6 వ తేదీన జిల్లాలోని కాశేపల్లి టోల్ గేట్ సమీపంలో బోల్తా పడింది.

### ఎస్పీ సీరియస్ గా పరిగణింపు... అరెస్ట్ వివరాలు:

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఈ ఘటనను సీరియస్ గా పరిగణించారు. మూగజీవాలను హింసిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాపై నిఘా వేయాలని ఆదేశాలు జారీ చేశారు. తాడిపత్రి డీఎస్పీ సి.ఎం.గంగయ్య పర్యవేక్షణలో యాడికి సర్కిల్ ఇన్స్పెక్టర్ రోషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. పక్కా రాబడిన సమాచారము మేరకు యాడికి సర్కిల్ ఇన్స్పెక్టర్ .రోషన్ ఆధ్వర్యంలో గుత్తి మండలం, కొత్త పేట గ్రామ సమీపంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర నిందితులను అరెస్టు చేశారు.

### జిల్లా ఎస్పీ ప్రశంస..

మూగ జీవాలను హింసిస్తు ఇద్దరి మృతి, 36 పశువుల మృతికి కారణమైన ముఠాను చాకచక్యంగా అరెస్టు చేసిన తాడిపత్రి డీఎస్పీ సి.ఎం.గంగయ్య పర్యవేక్షణలో యాడికి సర్కిల్ ఇన్స్పెక్టర్.రోషన్, పెద్దవడగూరు ఎస్సై శ్రీనివాసుల ఆధ్వర్యంలోని పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఏఐవైఎఫ్ నాయకుల అరెస్టు తగదు : సిపిఐ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రతి ఏటా జాబు క్యా లెండర్, మెగా డీఎస్సీ చేపడతామని ప్రకటిం చి కంటి తుడుపు చర్యగా డీఎస్సీ ప్రకటిం చిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా 11వ తేదీన సీఎం క్యాంపు కార్యా లయం ముట్టడికి పిలుపు ఇచ్చినా ఏఐవైఎఫ్ నాయకు లను, నిరుద్యోగులను అరెస్టు చేయడం దారుణమని మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. సత్యసాయి జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి కుల్లాయప్పను స్వగృహంలో శుక్రవారం నిరసన కార్యక్రమానికి అనుమతి లేదంటూ నోటీసు ఇచ్చి శనివారం అరెస్టు చేయడం జరి గిందన్నారు. వీటితోపా టు పరువులు ఏఐ వైఎఫ్ నాయకులు నిరుద్యోగులను అదు పులోకి తీసుకోవడం దారుణం అన్నారు. తన పాదయాత్ర, ఎన్ని కల సమయంలో ప్రభు త్వ ఖాళీల భర్తీకి చర్యలు చేపడతా మని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తా మని, విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం మెగా డీఎస్సీ చేపడతామని నిరుద్యోగులకు ఆశ చూపి అధికారం పొం దాక ఇచ్చిన హామీని ప్రభుత్వం మరచిపోవ డం దారుణమన్నారు. గతంలో వేలాది ఉపా ధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయని వాటిని అధికారం వచ్చాక భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారం లోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో డీఎస్సీ ప్రకటించలే దన్నారు. ఎన్నికల



తరుణంలో నిరుద్యోగులకు తిరిగి మోసం చేయాలన్న ఆలోచనతో డీఎస్సీ ప్రకటించడం జరిగిందన్నారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం చూపుతున్న వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా గల నిరుద్యోగులు తమ ఆవేదన వ్యక్తం చేయ డానికి చేపట్టిన కార్యక్రమం నిర్వీర్యం చేయడానికి అక్రమ అరెస్టులకు పాల్పడుతోందన్నారు. నిరుద్యోగులను ప్రజలను వంచించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు, నిరుద్యోగులు రానున్న ఎన్నికలలో తన గుణపాఠం నేర్పుతారన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు కెఎస్ హుస్సేన్ పిరాన్ మృతి

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు కె ఎస్ హుస్సేన్ పిరాన్ (89) అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన కెవి వేమారెడ్డి తరం నుంచి రాజకీ యం లో ఉంటూ పాత తరం రాష్ట్ర నాయ కులు జలగం వెంగళ రావు శిష్యునిగా, అనం తపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షునిగా కదిరి ఈద్గా ఖబరస్థాన్ కమిటీ అధ్యక్షునిగా, కదిరి పట్టణ స్థాయి నుంచి అఖిల భారత స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీలో పనిచేసి పీవీ నరసింహారావు, దామోదరం సంజీవయ్య ,జలగం



వెంగళరావు, గుడిసెల వెంకటస్వామి, దామోదరం మునుస్వామి, పి శివశంకర్ , లక్ష్మీ దేవమ్మ, పి వి చౌదరి, వీళ్ళందరితో సన్నిహితంగా ఉంటూ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ప్రజలలో ఉన్నారు. ప్రస్తుతం ఈ ఆయన కుమారుడు కె ఎస్ బహావుద్దీన్, వైస్సార్సీపీ మాజీ పట్ట ణ అధ్యక్షుడీగా, కోడ లు దిల్షాదున్నిసా 10 వ వార్డు కౌన్సిలర్ గా ఉన్నారు. ఆయన మృతి పై పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాపం తెలిపారు.

# టిడిపి సీనియర్ నాయకుడు మృతి...

## - నివాళులర్పించిన మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి మేజర్ న్యూస్ : రామగిరి మండలంలోని పిఆర్ కొట్టాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత గ్రామానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి



ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్.వి జూనియర్ కళాశాలో ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యా ర్థులకు ఉచితంగా మోడల్ పరీక్ష శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమే ష్ ,ఎస్ వి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఖాజావలి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ పరీక్ష ప్రశ్నావళి పత్రంను ప్రముఖ విద్యావేత్త ప్రస్తుతం కృష్ణ గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణరావుతో తయారు చేయించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతిభను బయటకు తీయడం కోసం, చదువుపై మరింత ఆసక్తి పెంపు పోషించడం కోసం ప్రజ్ఞ వికాస పరీక్షను నిర్వహించడం జరుగుతుం దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులు భవిష్యత్తులో, ఉన్నతమైన స్థానాలకు ఎదుగుదలకు అధిక ప్రాధాన్యమైనదన్నారు. పదో తరగతి పరీక్షలకు కేవలం 30 రోజులు మాత్రమే ఉన్నాయని, ఇలాంటి సమయంలో విద్యార్థుల ప్రణాళికబద్ధం గా చదవాలని, ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అధిక మార్కులు సాధించాల న్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ మోడల్ పరీక్ష లో టాప్ టెన్ మెంబెర్స్ ఎస్ వి జూనియర్ కళాశాల స్కాలర్షిప్ అవకాశం కల్పించి ఇంటర్మీడియట్ విద్య బాధ్యత చూసుకుంటుందని కళాశాల కరస్పాండెడ్ ఖాజావలి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ పి. దస్తగిరి,కే. మల్లికార్జునరావు, ఎం. వలీ భాష, ఎం.మౌనయ్య ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి శివ, ఉపాధ్యక్షుడు సోము, నాయకులు బీమా, మాదేశ్, హరి, పాల్గొన్నారు.

# దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

## – ఏపీ ఉమ్మడి రైతు సంఘాలు పిలుపు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ఏపీ ఉమ్మడి రైతు సంఘాలు, సిఐటియు, ఏఐటియుసి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి. రమణ, జిల్లా అధ్యక్షులు పెద్దన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు, కార్మికులకు, కర్షకులకు, పేదలకు, మోటార్ వెహికల్స్ డ్రైవర్లకు, వ్యతిరేకంగా అనేక రకమైన ప్రమాదకరమైన చట్టాలు తీసుకొని రావడం దారుణమని తెలిపారు. ఈ చట్టాలు జీవన అభివృద్ధికి ఆటంకంగా మారాయని ప్రభుత్వం పై మండిపడ్డారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సును అమలు చేయాలని, రైతు రుణాలు రెండు లక్షల వరకు మాఫీ చేయాలని, కేరళ తరహాలో రుణ విముక్తి చట్టాన్ని తీసుకొని రావాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేల రూపాయలు అమలు చేయాలని, ఉపాధి హామీ కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి రెండు లక్షల కోట్లను కేటాయించాలని, ఆహార భద్రత చట్టాన్ని వెంటనే తీసుకొని రావాలని తెలిపారు. భూ హక్కుల చట్టం రద్దు చేయాలని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, నిర్వాసితులకు పూర్తి పునరావాసం కల్పించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇవ్వాలని తెలిపారు. ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ ను వెంటనే మంజూరు చేయాలని, కరువు సహాయ చర్యలు యుద్ధప్రాతి పథకాన్ని చేపట్టాలని, విద్యుత్ సరఫరాను రైతులకు సక్రమంగా అందించాలని, రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుగ్రాసం ఏర్పాటు చేయాలని అనేక రకమైన డిమాండ్ల సాధన కోసమే ఈ నెల 16న నిర్వహించబడే దేశవ్యాప్త గ్రామీణ బంద్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వైచ్ భాష, ఎఐటియుసి నాయకులు వై రమణ పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు ..

**– టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్ : 2024 లో జరగబోవు శాసనసభ పోరులో పాలకులు ప్రత్యర్థులు ఎన్ని పన్నాగాలు పనిన చంద్రబాబు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ పాలనపగ్గాలు చేపట్టడం ఖాయమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ధీమా వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉంటున్న పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉంటున్న వైకాపాకు చెందిన 100 కుటుం బాలు ఆ పార్టీని వీడి గుండుమల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకు న్నారు. ఈ సంధర్భంగారాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని మరోపక్క చంద్రబాబు,ఆయన తనయుడు లోకేష్ సభలకు ప్రజలుబ్రహ్మరథం పడుతున్నారన్నారు. జగన్ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను అణచివేత ధోరణలతో ప్రశ్నించే గుంతకలను అక్రమ అరెస్టులతో భయపెడుతున్న వైనాన్ని అన్ని వర్గాలు తప్పుపడుతూ జగన్ సగనంపడానికి సిద్ధమయ్యారని ఆయన తూర్పారు పెట్టారు. జగన్ వికృత చేష్టలతో విసిగి వేసారిన ఆపార్టీ నేతలే ఇమడలేక భవిష్యత్తుకు బాటలు వేసే బహుముఖ రాజకీయ ప్రజ్ఞాశాలి చంద్రబాబు సారధ్యాన్ని కోరుకుంటూ ఆయన పాలనలో కొనసాగాలన్న ఆలోచనలతో సైకిల్ ఎక్కేందుకు క్యూకడుతు న్నారని పేర్కొన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో కనుచూపు మేర అభివృద్ధి జరగలేదని ఆయన మండిపడ్డారు. జగన్ నియంతృత్వ పాలనతో కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వలస బాట పట్టడంతో పారిశ్రామిక రంగం లేమితో ఉపాది కరువై నిరుద్యోగ సమస్య పెట్టెగిపోయిందని విమర్శించారు. భవిష్యత్తు టిడిపి దేనని జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అత్యధిక స్థానాల్లో గెలుపొంది మరో మారు చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోష్యం చెప్పారు. పాలక ప్రభుత్వంపై విసిగి వేసారిన ఎందరో పశువు పార్టీ వైపు ఆకర్షితులై క్యూ కడుతుండడం చూస్తే ఎన్నికల ముందు వైసిపికి భారీ షాక్ తగలుతోందని చెప్పారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ఆర్బిఐ డైరెక్టర్ దేవరాజు,రిటైర్డ్ ఓరియంటల్ బ్యాంక్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ తిప్పేస్వామి,రిటైర్డ్ ఆర్బిఐ జనరల్ సెక్రెటరీ లక్ష్మీనరసిం హస్వామి,గుడిబండ మండలం గుడ్డలహళ్లి చెందిన వైకాపా నేత దేవరాజు,మడకశిర, మండలం పరిధిలోని ఆముదాల గొంది, హరే సముద్రం పంచాయతీల పరిధిలోని వైకాపా శ్రేణులు రామకృష్ణ ,శివకుమార్, తిమ్మరాజు, సంతోష్, రాజశేఖర్ ,నరసింహ, మధు సంపత్ ,శ్రీరామప్ప ,మారుతి, వినోద్ ,అశోక్ ,చౌడప్ప, అమర్నాథ్ ,చంద్రశేఖర్, సురేష్, కాల్ రాము, లోకేష్, సుధాకర్ రెడ్డి ,మధు, కృష్ణ ,నటరాజ్ , లతోపాటు 100 కుటుంబాలు గుండుమల తిప్పే స్వామి సమక్షంలో టిడిపిలో చేరారు. పార్టీ పిరాయించి వచ్చిన నేతలను గుండుల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనోహర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్, రిటైర్డు ఆర్డబ్ల్యూఎస్ ఉద్యోగి మల్లికార్జు,డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణమూర్తి,క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, ప్రధాన కార్యదర్శులు పుల్లయ్య, కోట్ల రంగయ్య గౌడ్ , కౌన్సిలర్ ఉమా శంకర్, మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవికుమార్, ఐటీడీపీ తాలూకా అధ్యక్షుడు కాంతరాజు,తెదేపా నాయకులు తిమ్మరాజు , రఘురాం, చిన్నప్ప, శ్రీనివాస్, రమేష్, రామచంద్రప్ప, శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నెల ముందే వచ్చేసిన వేసవి కాలం!

**– 36 డిగ్రీల వరకు పగలు ఉష్ణోగ్రతలు**

రొళ్ల, మేజర్ న్యూస్ : మండలంలో అప్పుడే భానుడి ప్రతాపం కనిపిస్తుంది. గడిచిన రెండు, మూడు రోజుల నుండి 36 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. కాగా ఒక్కసారిగా మారిన వాతావరణంతో ప్రజలు బేంబేలెత్తిపోతున్నారు. ఇబ్బందులు పడుతు న్నారు. అయితే ఈ సారి ఎండలు ముందే రానున్నాయని గత ఏడాది కంటే కూడా ఎండల ఎక్కువగా ఉండనున్నాయి అని వాతావరణ శాఖ అధికారులు ముందుగానే అంటున్నారు. అంతేకాదు వాతావరణ శాఖ ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకోమంటూ కొన్ని హెచ్చరికలను జారీ చేసింది. ఈ ఏడాది ఎండలు బాబోయ్ అనేలా ఉంటాయని అంటుంది వాతావరణ శాఖ. ఈ ఏడాది వర్షాలు తక్కువ పడటం దాని ప్రభావంతో ఈ సంవత్సరం చలికాలం కూడా చాలా వేడిగా గదించింది. చలి కాలం కంప్లీట్ అవ్వడానికి ఇంకా నెల రోజుల సమయం ఉన్నప్పటికీ వాతావరణం మాత్రం వేడిగా మారింది. గత సంవత్సరంతో పోల్చితే చలి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ ఫిబ్రవరి చివరి నుండి వేసవి కాలం మొదలు అవుతుంది అని వాతావరణ శాఖ తెలియ జేసింది. గతం కంటే ఎక్కువ ఎండ ప్రభావం ఈ వేసవి లో ఎక్కువ అంటున్నారు. నిపుణులు. మామూలుగా మార్చి నెల మధ్య నుండి సమ్మర్ ఎఫెక్ట్ మొదలు అవుతుంది. కానీ ఈ సంవత్సరం నెల ముందు నుండే అంటే ఫిబ్రవరి నుండి ప్రారంభం అవుతుంది. అయితే ఇందుకు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు. దీనంతటికీ కారణం వాతావరణ లో ఏర్పడిన ఎఫెక్ట్ అని అంటున్నారు నిపుణులు. దీని వల్ల భూ తాపం ఎప్పటికప్పుడు పెరుగుతుంది. ఈ వేసవి లో వడ గాల్పుల ప్రభావం ఉంటుందని సమ్మర్ మొత్తంలో హీట్ ఎఫెక్ట్ చూపిస్తుందని అంటున్నారు నిపుణులు. అయితే తగిన జాగ్రతలు తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

## ఇళ్ల స్థలాలను సర్వే నిర్వహించి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు అప్పగించాలి

**– డిఆర్ఓ రామకృష్ణారెడ్డికి విజ్ఞప్తి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కురుగుం ట పంచాయతీలో 278 మం ది ఎంఆర్పిఎస్ నాయకులకు కేటాయించిన ఇళ్లస్థలాలను, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపా రులు, అధికార పార్టీ నాయకులు తప్పుడు రికార్డులు సృష్టించి ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, న్యాయం చేయాలని డిఆర్ఓ రామకృష్ణారెడ్డికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ కురుకుంట పంచాయతీలో41-1,41-3,41-3 బి లో దాదాపు 278 మంది ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు గతంలో రెవెన్యూ అధికారులు పట్టాలు అందజేశా రని, అయితే ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం కావడంతో తొందరగా ఆ స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వారికి రూరల్ సర్వేయర్ ప్రతాపరెడ్డి సహకరిస్తూ దళితులను ఇబ్బందులు గురిచేస్తున్నారని విమర్శించారు. పిల్ల పట్టాలు తీసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు న్యాయం చేయాలని గత 40 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళనలు, నిరసనలు, రాస్తారోకోలు చేపడుతున్న ఇంతవరకు న్యాయం జరగడం లేదని తెలిపారు. పైగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వైసిపి నాయకులు దళితులను చంపుతామని బెదిరిస్తూ ఆ స్థలం వదిలి వెళ్ళిపోవాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయంలో తమకు న్యాయం చేయాలని డిఆర్ఓ ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ, శివ, మల రాయుడు, లక్ష్మన్న, రామంజి, రాము, పామిడి కుమార్, గుమ్మగట్ట వన్నూరు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి,జనసేన కూటమి గెలుపుతోనే ప్రజలకు సమన్యాయ పాలన..

**– జనసేనపార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో- ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి గెలుపుతోనే రాష్ట్ర ప్రజలకు సమన్యాయ పాలన జరుగుతుందని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు. శనివారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో బాగంగా 27వ రోజు అనంతపురం అర్బన్ నియోజక వర్గంలోని 1వ డివిజన్ మహాత్మా గాంధీ కాలనీలో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి 2019 ఎన్నికల లో ఇచ్చిన ప్రతి హామీని తుంగలో తొక్కారని అమ్మవడి,మద్యపాన నిషేధం,రైతులకు ఇంపుట్స్ సబ్సిడీ,ఇనాం భూములకు చట్టబద్ధత,ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్,ఫీజు రీయింబర్స్మెంట్,వైఎస్సార్ జలయజ్ఞం,పేదలందరికీ ఇల్లు,ఆరోగ్యశ్రీ ఇలా చెప్పుకుంటూ పోతే జగన్ నోటి నుంచి వచ్చినప్రతి హామీ పచ్చి అపద్దమే అని వీటితో పాటు స్థానిక డివిజన్ లో వైకాపా నాయకుల వేధింపులతో మహిళలు బ్రయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. నీటి ఎద్దడి తీవ్రస్థాయిలో ఉందని ఇన్ని సమస్యలు ఉన్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మహిళలకు ఆమె పిలుపునిచ్చారు.

## ప్రతి నెల ప్రభుత్వ వేతనం తీసుకుంటూ... వైసిపికి ఓటు వేయమంటారా?

**– సీఎం ముఖ్య సలహాదారు అజయ్ కల్లంపై జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మండిపాటు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుగా ఉంటూ ప్రతినెలా ప్రభుత్వం నుంచి వేతనం పొందుతూ కాకినాడ జేఎన్టీయూ సభలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో వైసిపి పార్టీకి ఓటు వేయాలని చెప్పడం, ఆయన వైసిపి ప్రచార కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి విమర్శిం చారు. శనివారం ఆయన మాట్లాడుతూ చట్టాల పై కనీస అవగాహన లేకుండా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించి , సీఎం జగన్ తన టీం సభ్యులకు లబ్ధి చేకూర్చాలని ప్రయత్నిస్తున్నారని, ఈ యాక్ట్ ను ను వ్యతిరేకిస్తున్న న్యాయ వాదులపై కేసులు రావని, భృతికి ఇబ్బంది అవుతుందని వ్యాఖ్యలు చేయడం బాధాకర మన్నారు. రెవెన్యూ శాఖలో కొంతమంది అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తప్పుడు రికార్డు సృష్టించి ప్రజలను ఇబ్బంది పెడుతుంటే మేధావులు కంటికి కనబడలేదా అని ప్రశ్నించారు. మరో వంద రోజుల్లో జనసేన టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందని, ఈ తప్పుడు చట్టాలన్నీ రద్దుచేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

